జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 9 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## గర్వంగా చెప్పండి.. ఇది స్వదేశీ

- జీఎస్టీ 2.0.. స్వదేశీ అని గర్వంగా చెప్పండి: ప్రధాని మోదీ
- జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో 20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలి
- స్థానిక వ్యాపారులు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలు వివరించాలి.

# రూ.553 కోట్లతో విశాఖకు నూతన ప్రాజెక్ట్



- సీఎం సమక్షంలో జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం
- దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్

**అమరావతి**

విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్య మంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారత దేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్%-%2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమత్ 2.0 నుంచి - మిగతా3లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు రెడీ

- అభ్యర్థుల బలాలు ఎలా ఉన్నాయంటే!
- ఉప రాష్ట్రపతి స్థానం భర్తీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి.
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ
- పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉపరాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ



## అక్రమ నిర్బంధం: ఆ ఖైదీకి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వండి

- బాధితులు.. పీడితులు.. ఎవరైనా సరే వారికి సమయాన్ని బట్టి న్యాయం అందాల్సిందే..
- తన శిక్షా కలం పూర్తయినా విడుదల కాకుండా నాలుగేళ్ల ఏడు నెలలు అదనంగా జైల్లో మగ్గిపోయిన ఒక ఖైదీకి సుప్రీంకోర్టు న్యాయం
- ఒక కేసు విషయంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక ముద్దాయికి న్యాయం సరిగా అందనందుకు ఏకంగా రూ. 25 లక్షల పరిహారం చెల్లించేలా ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశం



## సోషల్ మీడియా బ్యాన్‌పై నేపాల్‌లో ఆందోళనలు

- ఎనిమిది మంది మృతి.. 100 మందికిపైగా గాయాలు
- సోషల్ మీడియాపై విధించిన నిషేధం హింసకు దారి తీసింది.
- ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి నిరసన

## రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడండి

- అధికారులకు చంద్రబాబు ఆదేశం
- యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి
- కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు.




**అమరావతి**

రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు - మిగతా3లో

# గతంలో ఇలాంటి పరిస్థితి కనిపించిందా?



- ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్
- రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా రైతాంగాన్ని పట్టి పీడిస్తోంది
- బస్తా యూరియా కోసం గంటల తరబడి రైతులు ప్రైవేటు దుకాణాలు, ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ముందు వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోంది
- మరోవైపు కూటమి నేతల కనుసన్నల్లోనే యరియా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది

**తాడేపల్లి**

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం (9వ తేదీన) రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రం లోని అన్ని ఆర్డీఓ కార్యాలయాల ముందు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, రైతుసంఘాలు శాంతియుత ఆందోళనలు నిర్వహించనున్నాయి. అనంతరం అధికారులకు వినతిపత్రాలను సమర్పిస్తాయి. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా రైతాంగాన్ని పట్టి పీడిస్తోంది. బస్తా యూరియా కోసం గంటల తరబడి రైతులు ప్రైవేటు దుకాణాలు, ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ముందు వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోంది. మరోవైపు కూటమి నేతల - మిగతా3లో



## మోదీని చూసి నేర్చుకోండి

- నెతన్యాహుకు ఇజ్రాయెల్ నిపుణుల సూచన
- టారిఫ్‌లు, పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో అమెరికా విధానాలకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలమైన వైఖరిని అనుసరించారు
- 'దేశ గౌరవం' అనేది ఓ లగ్జరీ కాదు.. ఉన్నతమైన వ్యూహాత్మక ఆస్తిగా అర్థమవుతోంది
- "ఆర్థిక, సైనిక ఉద్రిక్తతల్లో ప్రధాని మోదీ తీవ్రమైన ప్రతి స్పందన కేవలం వాటికే పరిమితం కాదు
- అది వ్యక్తిగత, దేశ గౌరవానికి సంబంధించింది.

# ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీ

### టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్

### జీఏడీ కార్యదర్శిగా శ్యామలరావు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రస్తుతం ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. అంతేకాకుండా.. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కష్ణబాబు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.

# గర్వంగా చెప్పండి.. ఇది స్వదేశీ

జీఎస్టీ 2.0 పేరిట తెచ్చిన సంస్కరణలను మేక్ ఇన్ ఇండియా ప్రచారంలో భాగంగానే పరిగణించాలని.. వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్డీయే ఎంపీలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సోమవారం ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన.. ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.

జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో 20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలి. స్థానిక వ్యాపారులు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలు వివరించాలి.

నవరాత్రి నుంచి దీపావళి మధ్య.. స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం స్థానిక హస్తకళాకారులు, చిన్న పరిశ్రమలు పాల్గొనే స్వదేశీ ప్రదర్శనలు, జాతరలు నిర్వహించాలి. గర్వంగా చెప్పండి.. ఇది స్వదేశీ అనే నినాదంతో అన్ని రంగాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహించాలని సూచించారు.

అదే సమయంలో పంజాబ్ సహా దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వరదలు కారణంగా ఎన్డీయే ఎంపీల విందు కార్యక్రమాన్ని ఆయన వాయిదా వేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, నేను ఉత్సవ విందు ఎలా నిర్వహించగలను? అని అన్నారాయన. ప్రజలపై పన్ను భారం తగ్గించడంతో పాటు



భారత ఎకానమీకి బూస్ట్ ఇస్తుందని భావిస్తోంది.

జీఎస్టీ 2.0 అనేది భారత ప్రభుత్వం తీసుకొచ్చిన తాజా పన్ను సంస్కరణ. ఇది 2025 సెప్టెంబర్ 22 నుండి అమలులోకి రానుంది. 2017లో ప్రారంభమైన జీఎస్టీ వ్యవస్థకు పెద్ద మార్పుగా భావించబడుతోంది.

**ప్రధాన మార్పులు:**

పాత స్లాబ్ 0%, 5%, 12%, 18%, 28% + cess

కొత్త స్లాబ్ 0%, 5%, 18%, 40% (cess తొలగింపు)

**ధరలు తగ్గిన వస్తువులు:**

అవశ్యక వస్తువులు: పన్ను 0%

పన్నీర్, చపాతీ, UHT పాలు, అవసరమైన ఔషధాలు

ప్రాముఖ్యమైన వినియోగ వస్తువులు: 5%

షాంపూ, టూత్‌పేస్ట్, హేర్ ఆయిల్, వ్యవసాయ పరికరాలు

సాధారణ వస్తువులు: 18%

TVs, ACs, వాషింగ్ మెషీన్లు, చిన్న కార్లు

లగ్జరీ %ഢ% హానికర వస్తువులు: 40%

పొగతాగే పదార్థాలు, పాన్ మసాలా, లగ్జరీ కార్లు

??ఆటోమొబైల్ రంగంపై ప్రభావం.. చిన్న కార్లు: %+ూ 28% ?% 18% (ధరలు తగ్గాయి). బెండ్స్, టాటా, హ్యుందాయ్, రెనాల్ట్ వంటి కంపెనీలు రూ. 60,000%-10 లక్షల వరకు ధరలు తగ్గించాయి

ఇన్సూరెన్స్ పాలసీలు: జీవన, ఆరోగ్య బీమాలపై స్లాబ్ పూర్తిగా మాఫీ

పాఠశాల వస్తువులు: పెన్సిల్, షార్పెనర్, నోట్‌బుక్‌లపై పన్ను తగ్గింపు

వ్యవసాయ పరికరాలు: ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, కంపోస్టింగ్ యంత్రాలు ు 5% %+ూ

జీఎస్టీ 2.0 లక్ష్యాల్లో ప్రధానమైంది సాధారణీకరణ. పన్ను %ంశ్రీఘఎం% తగ్గించడం ద్వారా వ్యాపారులకు సులభతరం అవుతుంది. అవసరమైన వస్తువులపై పన్ను తగ్గింపుతో పాటు ఆర్థిక వృద్ధికి తోడ్పాటు, తద్వారా వినియోగం పెరగడం ద్వారా %+ఞా% వృద్ధి చెందుతుంది. పన్ను వ్యవస్థలో స్పష్టత, పారదర్శకత కారణంగా.. వివాదాలు, విమర్శలు తొలగిపోతాయనే ఆలోచనతోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉంది.

# అక్రమ నిర్బంధం: ఆ ఖైదీకి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వండి

న్యాయం దక్కడం ఆలస్యం ఐతే అసలు అది న్యాయమే కాదు.. అది దక్కినట్లే కాదన్నది భారత న్యాయ సూత్రం.. బాధితులు.. పీడితులు.. ఎవరైనా సరే వారికి సమయాన్ని బట్టి న్యాయం అందాల్సిందే.. లేకుంటే వారికి జరిగే నష్టానికి ప్రభుత్వమే పరిహారం చెల్లించాల్సి ఉంటుందని గతంలో ఎన్నోసార్లు సుప్రీం కోర్టు పేర్కొంది. ఇప్పుడు అదే క్రమంలో ఒక కేసు విషయంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక ముద్దాయికి న్యాయం సరిగా అందనందుకు ఏకంగా రూ. 25 లక్షల పరిహారం చెల్లించేలా ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. తన శిక్షా కలం పూర్తయినా విడుదల కాకుండా నాలుగేళ్ల ఏడు నెలలు అదనంగా జైల్లో మగ్గిపోయిన ఒక ఖైదీకి సుప్రీంకోర్టు న్యాయం చేసింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆ నేరస్తుడికి రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 2005లో జరిగిన అత్యాచార కేసులో సోహన్ సింగ్‌కు కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే, 2017లో మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు మార్చి, సాక్ష్యాలలో లోపాలు ఉన్నందున అతని శిక్షను కేవలం 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షగా తగ్గించింది. అయినప్పటికీ, హైకోర్టు ఆదేశాలను అధికారులు అమలు చేయకపోవడంతో సింగ్ జూన్ 2025 వరకు జైల్లోనే ఉండిపోయాడు. బెయిల్ కాలాన్ని పరిగణనలోకి తీసుకున్నా, అతను నాలుగేళ్ల ఏడు నెలలు ఎక్కువ శిక్ష అనుభవించినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం మధ్యప్రదేశ్ రాష్ట్ర నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. ఈ కేసు దర్యాప్తు



సమయంలో ప్రాసిక్యూషన్ తరపున వకీళ్లు తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించడం పైనా కోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ నిర్లక్ష్యం ప్రజల ప్రాథమిక హక్కులకు భంగకరంగా వ్యాఖ్యానించింది. అలాగే, రాష్ట్రంలోని అన్ని జైళ్లను సమగ్రంగా పరిశీలించి, మరెవరూ ఇలాంటి అక్రమ నిర్బంధానికి గురికాకుండా చూడాలని మధ్యప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయన జైల్లో కోల్పోయిన జీవిత కాలాన్ని ఎవరూ తిరిగి తెచ్చివ్వలేరని పేర్కొంటూ ప్రభుత్వం ఆయనకు పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది.. ఈ క్రమంలో ఆయనకు రూ. 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే ఈ తీర్పును ఒక మైలు రాయిగా న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. ప్రాథమిక హక్కుల పరిరక్షణ దిశగా సుప్రీం కోర్టు వేసిన అడుగు ఒక గొప్ప ముందడుగు అని వారు అంటున్నారు..

# మల్లెపూలే కాదు.. ఆస్ట్రేలియాలో వీటికీ నో ఎంట్రీ

ఇంటర్నెట్ డెస్క్: మల్లెపూలు తీసుకెళ్లినందుకు మలయాళ నటి నవ్య నాయర్‌కు ఆస్ట్రేలియాలోని విమానాశ్రయ అధికారులు రూ.1.14 లక్షల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అయితే అక్కడ పాటించే కఠినమైన నిబంధనల మేరకు కేవలం మల్లెపూలు మాత్రమే కాదు.. మనం వినియోగించే అనేక వస్తువులు, పదార్థాలపై ఆస్ట్రేలియాలో నిషేధం ఉన్నట్లు తెలుస్తోంది. వాటిని తీసుకువెళ్లిన వారికి జరిమానాతో పాటు ఒక్కోసారి జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉందట.

ఆస్ట్రేలియాలో నిషేధిత వస్తువులు, పదార్థాలు

తాజా లేదా ఎండిన పువ్వులు

పండ్లు, కూరగాయలు

మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ముడి గింజలు, విత్తనాలు, పాల ఉత్పత్తులు

బర్ఫీ, రసమలై, రసగుల్లా, దూద్‌పేడ, గులాబ్ జామున్, మైసూర్ పాక్ వంటి స్వీట్లు

బియ్యం టీ, తేనె

ఇంట్లో తయారుచేసిన ఆహారం



పెంపుడు జంతువుల ఆహారం

పక్షులు, జంతువుల ఈకలు, ఎముకలు, చర్మంతో చేసిన జాకెట్లు, బ్యాగులు, దుప్పట్లు, మూలికలు

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. నటికి రూ.1.14లక్షల జరిమానా

**ఈ వస్తువులను తీసుకువస్తే?**

తమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఆస్ట్రేలియా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. విదేశీ ప్రయాణికులు నిషేధిత వస్తువులను తీసుకువస్తే.. వాటిని స్వాధీనం చేసుకున్న వెంటనే ధ్వంసం చేసి.. ఆ ప్రయాణికులకు జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తారు. ఒకవేళ అవి తీవ్రమైన ఉల్లంఘనలైతే ప్రయాణికుల వీసాలను సైతం రద్దు చేసే అవకాశం ఉంటుంది. అయితే ఆస్ట్రేలియాకు వెళ్లేవారు తీసుకువెళ్తున్న ఆహార పదార్థాలు, వస్తువులకు సంబంధించిన వివరాలను ముందుగానే అక్కడి అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఒకవేళ అవి నిషేధిత జాబితాలో ఉంటే విమానాశ్రయం అధికారులు వాటిని జప్తు చేస్తారు. ఎటువంటి జరిమానా విధించరు. అలాకాకుండా దొంగచాటుగా లేదంటే తెలియకుండా నిషేధిత వస్తువులను తీసుకెళ్తే మాత్రం తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

**నిషేధం ఎందుకంటే?**

కొన్నిరకాల ఆహార పదార్థాలు, వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండడం, ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటువంటి నిబంధనలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా ఆస్ట్రేలియా పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు రెడీ..

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి స్థానం భర్తీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. అయితే, అధికార ఎన్డీయేకు పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉపరాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశమూ ఉంటుంది.

ఎన్డీయే - ఇండియా..

లోక్‌సభ 542, రాజ్యసభలో 239 సభ్యులు కలిసి మొత్తం ఎలక్టోరల సంఖ్య 781. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. మెజార్టీ మార్కు 391. అధికార ఎన్డీయే కూటమికి ఇప్పటివరకు 422 సభ్యుల బలముంది. దీంతో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపు ఖాయంగానే కనిపిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ (11 మంది సభ్యులు).. ఎన్డీయేకు మద్దతు ఇస్తుండడంతో మెజార్టీ పెరగనుంది. మరిన్ని పార్టీలు మద్దతు తెలిపే అవకాశం ఉంది. విపక్షాల ఇండియా కూటమికి 311 మంది బలముంది. ఇతరులు 45 మంది ఉన్నారు. వీరితో సహా కొన్ని పార్టీలు మద్దతిచ్చినా విపక్ష అభ్యర్థి విజయానికి దూరంగానే కనిపిస్తున్నారు. దీంతో పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు.

ఇతర పార్టీలు ఎటువైపు..?

మరోవైపు ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు భారత రాష్ట్ర సమితి తాజాగా ప్రకటించింది. దీంతో నలుగురు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం లేదు. ఏడుగురు ఎంపీలున్న బిజు జనతాదళ్ ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. శిరోమణి అకాలీదళ్, జోరమ్ పీపుల్స్ మూమెంట్ (మిజోరం) వంటి పార్టీలకు ఒక్కో సభ్యులున్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు ఆమ్‌ఆద్మీ (10 మంది ఎంపీలు) ప్రకటించినప్పటికీ.. ఎంపీ స్వాతి మాలివాల్ ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గు చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## మోదీని చూసి నేర్చుకోండి



**ఇంటర్నెట్‌డెస్క్:** 'దేశ గౌరవం'ను వ్యూహాత్మక ఆస్తిగా ఎలా మార్చుకోవాలో భారత్‌ను చూసి ఇజ్రాయెల్ నేర్చుకోవాలని ఆ దేశ రక్షణ రంగ నిపుణులు జకి షలోమ్ పేర్కొన్నారు. మిస్‌గవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీలో ఆయన సీనియర్ ఫెలోగా పనిచేస్తున్నారు. 'జెరూసలెం పోస్ట్'కు రాసిన వ్యాసంలో ఆయన భారత్ వైఖరిని అభినందించారు. టారిఫ్‌లు, పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో అమెరికా విధానాలకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలమైన వైఖరిని అనుసరించారన్నారు. 'దేశ గౌరవం' అనేది ఓ లగ్జరీ కాదని.. ఉన్నతమైన వ్యూహాత్మక ఆస్తిగా అర్థమవుతోందన్నారు. "ఆర్థిక, సైనిక ఉద్రిక్తతల్లో ప్రధాని మోదీ తీవ్రమైన ప్రతి స్పందన కేవలం వాటికే పరిమితం కాదు. అది వ్యక్తిగత, దేశ గౌరవానికి సంబంధించింది. ఆయన ట్రంప్ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను కూడా మాట్లాడేందుకు తిరస్కరించారు. దీనిని నుంచి ఇజ్రాయెల్ కొంత నేర్చుకోవాలి. ట్రంప్ నుంచి భారత్‌పై అవాంచిత కామెంట్లు వచ్చినప్పుడు ప్రధాని మోదీ వెంటనే లొంగిపోలేదు. దానికి బదులు శక్తిమంతంగా ప్రతిస్పందించి.. దేశ గౌరవాన్ని నిలబెట్టారు. అది కఠినంగా ఉన్నట్లు అనిపించినా.. తన కిందిస్థాయి దేశంగా చూడటాన్ని భారత్ అంగీకరించదనే బలమైన సందేశాన్ని పంపింది" అని షలోమ్ పేర్కొన్నారు. ఖాన్ యూనిస్‌లో నాస్సెర్ ఆస్పత్రిపై బాంబింగ్ సమయంలో ఇజ్రాయెల్ స్పందన గందరగోళంగా, ఆత్రుతతో ఉందని షలోమ్ అభిప్రాయపడ్డారు. ఫలితంగా అమాయకులను చంపామన్న సందేశం ప్రపంచ వ్యాప్తంగా వెళ్లిందని చెప్పారు. ఈ దాడిలో 20 మంది మరణించిన విషయం తెలిసిందే.

## సోషల్ మీడియా బ్యాన్‌పై నేపాల్‌లో ఆందోళనలు..



హిమాలయ దేశం నేపాల్‌లో ఘర్షణ వాతావరణం నెలకొంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధం హింసకు దారి తీసింది. నేపాల్ ప్రభుత్వం ఇటీవలే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్, స్నాప్‌చాట్ తదితర 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ఖాట్మాండూలోని నేపాల్ పార్లమెంట్ వైపుకు నిరసనకారులు దూసుకెళ్లారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో భద్రతా దళాలు రబ్బర్ బుల్లెట్స్‌తో కాల్పులు జరిపారు. అంతేకాదు, టియర్ గ్యాస్, వాటర్ కెనాన్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 100 మందికిపైగా గాయపడ్డారు. పరిస్థితిని ముందే అంచనా వేసిన అధికారులు సోమవారం న్యూ బనేశ్వర్, చుట్టుపక్కల ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు. నిరసనలో పాల్గొన్న వేలాది మంది యువకులు వీధుల్లోకి రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారులు నిషేధిత ప్రాంతంలోకి చొరబడటంతో పరిస్థితి మరింత దిగజారింది. దీంతో సైన్యం రంగంలోకి దిగాల్సి వచ్చింది. మరోవైపు ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12:30 నుండి రాత్రి 10 గంటల వరకు నగరంలో కర్ఫ్యూ విధిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## సీఎం పినరయి విజయన్ నివాసానికి బెదిరింపులు



**తిరువనంతపురం:** కేరళలో బాంబు బెదిరింపు కలకలం రేపుతోంది. ఓ అగంతకుడు రాష్ట్రంలోని ప్రముఖ ప్రాంతాల్లో బాంబుల్ని ఏర్పాటు చేసినట్లు బెదిరింపులకు దిగారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగింది. సోమవారం ఉదయం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం జిల్లా కోర్టుకు అధికారిక ఈ-మెయిల్‌కు ఓ మెసేజ్ వచ్చింది. సీఎం పినరయి విజయన్‌తో పాటు తిరువనంతపురం జిల్లా కోర్టులో బాంబును పెట్టామనేది ఆ మెయిల్ సారాంశం. సీఎం పినరయి విజయన్ అధికారిక నివాసం,జిల్లా కోర్టులో బాంబు ఉందంటూ వచ్చిన సమాచారంతో బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్) జాగిలాలతో మోహరించింది. కోర్టు లోపల, పరిసర ప్రాంతాలు, సీఎం అధికారిక నివాసంలో తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో ఎలాంటి బాంబులు ఇతర అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. కోర్టు అధికారిక మెయిల్‌కు బాంబు బెదిరింపులు మెయిల్స్ పంపిన అగంతకుడిని గుర్తిస్తామని అన్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

**28సార్లు బాంబు బెదిరింపులు**

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు కేరళ రాష్ట్రానికి 28 సార్లు బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు చెప్పారు. సీఎం పినరయి విజయన్ అధికారిక నివాసంతో పాటు రాజ్‌భవన్,ఎయిర్‌పోర్టు,కోర్టులలో బాంబులను అమర్చామని మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు అధికారికంగా విడుదల చేసిన నోట్‌లో పేర్కొన్నారు.

# గతంలో ఇలాంటి పరిస్థితి కనిపించిందా?

-మొదటిపేజీ తరువాయి

కనుసన్నల్లోనే యరియా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది. నల్లబజార్‌లో రూ.200 అధికంగా చెల్లిస్తే తప్ప యూరియా లభించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని పురుగుమందులు కొనుగోలు చేస్తేనే ఎరువులు విక్రయిస్తామంటూ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరతను అడ్డం పెట్టుకుని కూటమి పార్టీలకు చెందిన పెద్దలే యూరియాను నల్లబజార్‌కు తరలిస్తూ, కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క యూరియా ద్వారానే దాదాపు రూ.200 కోట్ల మేరకు అక్రమంగా రైతుల నుంచి కాజేసేందుకు కుట్ర జరుగుతోందని ఇప్పటికే వైఎస్సార్‌సీపీ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. దీనికి రుజువుగా పలుచోట్ల యూరియా అక్రమంగా తరలిస్తుండటం, రైతులే దానిని పట్టుకుని పోలీసులకు అప్పగించినా కనీసం కారకులైన వారిపై ఎటువంటి చర్యలు లేవు. కృష్ణాజిల్లాలో పట్టుబడిన యూరియాను రాత్రికి రాత్రే పోలీస్ స్టేషన్‌లోనే మార్చేసిన ఘటనలు ఈ ప్రభుత్వ నిర్వాకాన్ని ఎత్తి చూపుతున్నాయి. ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్‌లపై దిగి వచ్చేలా అన్నదాత పోరును రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి. టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి. గత వైఎస్సార్సీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్‌లో పోటీ పెంచాలి. ప్రైవేటు వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ఒప్పించి రైతులకు అండగా నిలబడాలి. తదితర రైతాంగ డిమాండ్‌లపై బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతు పోరును ముందకు తీసుకువెళుతున్నారు. ఇప్పటికే దీనిపై రైతుల్లో విస్తృతమైన అవగాహన కల్పించేందుకు ఈనెల 6న తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే 7వ తేదీన అన్ని నియోజకర్గ కేంద్రాల్లోనూ, 8న అన్ని మండల కేంద్రాల్లోనూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. యూరియా సమస్యతో రైతులు సతమతం అవుతుంటే సీఎం చంద్రబాబు స్పందించిన తీరు అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి ఈ సమస్యపై స్పందించిన తీరు, బెదిరిస్తూ మాట్లాడటం, సమస్యే లేదని చెప్పడం పై సర్వత్రా విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. ఇంతగా క్యూలైన్లు ఉన్నా కూడా రైతుల్ని బెదిరించేలా మాట్లాడటంపై రైతులు మండిపడుతున్నారు. అసలు రాష్ట్రంలో సమస్యే లేదని దబాయించి మాట్లాడుతున్న వైనంపై సమస్య లేదని, వైఎస్సార్ సీపీ సమస్య క్రియేట్ చేస్తోందన్నట్లు రైతు సమస్యలను కూడా రాజకీయం చేస్తున్న కూటమి సర్కార్‌పై రైతుల్లో తీవ్ర అసహనం కనిపిస్తోంది.

మరోవైపు ఈ సీజన్‌లో కేవలం అరవై శాతం మాత్రమే పంటలు సాగవుతుంటే, ఇంతగా యూరియా కొరత ఎలా ఏర్పడిందనే దానిపై ప్రభుత్వంలోనే సరైన సమాధానం లేదు. సీజన్‌కు సంబంధించి ముందుగా పంటల సాగు, ఎరువుల అవసరంపై ఎందుకు ప్రణాళికలను సిద్దం చేసుకోలేకపోయారు, ముందస్తుగా సమీక్షా సమావేశాలను నిర్వహించలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.

**ప్రభుత్వంలో కలవరం!**

అన్నదాత పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ వైఎస్సార్‌సీపీ ఆందోళనలకు సిద్దం కావడంతో కూటమి సర్కార్‌లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే రైతుల విషయంలో ఇదొక విఫల ప్రభుత్వం, పాలన చేతగాని ప్రభుత్వంగా ప్రజల నుంచి ఈసడింపులు ఎదుర్కొంటోంది. కూటమి పాలనకు ముందు.. గత అయిదేళ్ళ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో రైతులు పోల్చి చూస్తున్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడం, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీనీ సకాలంలో అందించడం, సీజన్ ప్రారంభంలోనే అవసరమైన మేరకు ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ద్వారా ఎరువులను రైతు ముంగిట్లోనే అందుబాటులో ఉంచడం, రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించడం ద్వారా అప్పుల పాలు కాకుండా రైతులకు అండగా నిలవడం, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన అన్ని రకాల పంటలకు మార్కెట్‌లో ధరలు లేని సమయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని కొనుగోలు చేయడం ఇలా అనేక అంశాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని రైతులు గుర్తు చేసుకుంటున్నారు.

తాజాగా ఉల్లి, మినుము, చీనీ, అరటి తదితర పంటలకు మార్కెట్‌లో రేటు లేని పరిస్థితుల్లో రైతులను పట్టించుకోకుండా వదిలేసిన కూటమి సర్కార్ నిర్వాకాన్ని రైతులు పోల్చి చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీతో కలిసి తమ ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి చూపించేందుకు అన్నదాత పోరులో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనేందుకు సిద్దమైంది.

**రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ.. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్**

అన్నదాత పోరు కార్యక్రమంతో.. రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిలేని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీత

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై గళమెత్తడం

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనం నుంచి విక్రయం ద్వారా అడుగడుగునా అండగా నిలబడ్డ జగన్ ప్రభుత్వం

గత 15 నెలల పాలనలోనే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న కూటమి.

యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం దాకా రైతులు పడిగాపులు పడ్డా ఉత్త చేతులే

రైతులకు పార్టీ ముద్ర వేస్తూ.. యూరియా కొరత లేదని చెబుతున్న చంద్రబాబు

యూరియా కోసం క్యూ లైన్లలో నిలబడిన రైతులను హేళన చేస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

గత వైఎస్సార్సీపీ హయాంలో ఎక్కడా ఆర్బీకే సెంటర్ల ముందు క్యూలైన్లు కనిపించిన ఫొటో ఒక్కటైనా చూపించగలరా?

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేని స్థితిలో చంద్రబాబు

## రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడండి

-మొదటిపేజీ తరువాయి

అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## రూ.553 కోట్లతో విశాఖకు నూతన ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

రూ.45.64 కోట్లు, జీవిఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ %-% లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం %-% నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వద్ధి అవసరాలను దష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

## నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు : వైఎస్ షర్మిల



**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఒక కొత్త విషయాన్ని బయటపెట్టారు. అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు.

ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం (2025 సెప్టెంబర్ 8)న కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది. షర్మిల తన ప్రకటనలో, 'అవసరమైనప్పుడు నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు' అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్య రాజారెడ్డి రాజకీయ ఆరంగ్రేటానికి సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చింది. వైఎస్ రాజారెడ్డి.. షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్ పెద్ద కుమారుడు. 1996లో పుట్టిన రాజారెడ్డి హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. రాజారెడ్డి గతంలో తన తల్లి షర్మిల రాజకీయ ప్రచారాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యక్రమాలలో రాజారెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఈ నేపథ్యం ఆయన రాజకీయ ఆసక్తిని కూడా సూచిస్తుంది. అంతేకాదు, షర్మిల ఆమె తనయుడ్ని రాజకీయంగా సిద్ధం చేస్తున్నారని కూడా తెలుస్తోంది. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం వైఎస్ వారసత్వాన్ని మరో తరానికి విస్తరించేలా చేస్తోంది.

## చంద్రబాబు మద్యం విధానానికి మేం వ్యతిరేకం'

**తాడేపల్లి:** చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోవడానికి తమకు భయం లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. చంద్రబాబుకు సిట్ అనేది జేబు సంస్థగా మారిపోయిందని విమర్శించారు. ఈరోజు(సోమవారం, సెప్టెంబర్ 8వ తేదీ) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన టీజేఆర్.. ' చంద్రబాబు మద్యం విధానానికి మేం వ్యతిరేకం. చంద్రబాబు హయాంలో మంచి నీళ్లు దొరకవు. మద్యం దొరుకుతుంది. చంద్రబాబు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి లిక్కర్ కేసు పెట్టారు. ఇది కుట్ర పూరిత లిక్కర్ కేసు. లేని అభూతకల్పనను సృష్టించి జగన్‌కి సన్నిహితులుగా ఉన్నవాళ్లను, ప్రభుత్వంలో పనిచేసిన వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు.. చంద్రబాబు, లోకేష్ ఆడిస్తున్న కట్టు కథ లిక్కర్ కేసు. ఏం లేదు కాబట్టే నెమ్మదిగా ఎదుర్కొంటున్నాం. .అమాయకులు అయిన వారితో స్టేట్‌మెంట్స్ ఇప్పించి మద్యం కేసుల్లో ఇరికిస్తున్నారు. వాసుదేవరెడ్డి కూడా చంద్రబాబు కుట్రలో పడ్డారు. చంద్రబాబుకు అనుకులంగా వాగ్మూలం ఇచ్చారు కాబట్టే కేంద్ర సర్వీస్‌లోకి పంపారు. సిట్ దర్యాప్తు లోప భూయిష్టంగా మారిపోయింది. ఎందుకు సిట్ చంద్రబాబు నాయుడుకి జేబు సంస్థగా మారిపోయింది?, 90 రోజులు పాటు చిత్ర హింసలకు గురిచేశారు. డ్రోన్ కెమెరాలు పెట్టి ఇబ్బందులు పెట్టారు. జగన్ అధికారంలోకి వచ్చాకా బెల్ట్ షాపులను లేకుండా చేశారు. మద్యాన్ని తాగుతున్న వాళ్లను కంట్రోల్ చేయడం కోసం ప్రభుత్వమే అమ్మింది. ధర పెంచింది. మద్యా న్ని అందని ద్రాక్షగా జగన్ చేస్తే.. చంద్రబాబు చదువును, ఉపాధిని అందని ద్రాక్షగా చేశారుఉ. కిల్లీ షాపుల్లో కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. టీనిపై టీడీపీ సవాల్‌కి సిద్ధం. గత ప్రభుత్వ హయంలో డిస్కరీలు అన్నింటికి చంద్రబాబు పర్మిషన్లు ఇచ్చినవే.. చర్చకు సిద్ధం. కోర్టు అడిగినా ప్రభుత్వానికి సిగ్గులేదు. చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు బ్యారెక్ మొత్తం ఇచ్చాం. దోమలు కుడుతున్నాయని ఒకసారి, డెంగ్యూ అని ఒకసారి , దద్దుర్లు వస్తున్నాయని బెయిల్ కావాలని అడిగారు. అన్ని రోగాలకు బెయిల్ మందు అని చంద్రబాబు అడిగారు. రాజమండ్రి నుండి భారీ ర్యాలీ చేశారు. ఇన్ని రోగాలు ఉన్నవాడు ర్యాలీ చేస్తారా?, ఎంతమందిని అరెస్ట్ చేసినా రాష్ట్ర ప్రజలకోసం జగన్ చేసే యుద్దన్ని ఒక్క క్షణం కూడా ఆపలేరు. ప్రజల తరపున జగన్ వాయిస్ వినిపిస్తూనే ఉంటుంది. చంద్రబాబుకు ఒక న్యాయం ఇతరులకు ఒక న్యాయమా?, ఎప్పటికైనా సత్యం గెలుస్తుంది.. న్యాయం నిలబడుతుంది.. వంద మద్యం కేసులు పెట్టినా మా గుండె ధైర్యాన్ని తగ్గించలేరు' అని టీజేఆర్ స్పష్టం చేశారు.

# 'అసుర.. అసుర.. భూబకాసుర'..
# 400కోట్ల విలువైన ఆలయ భూములపై కన్నేసిన చంద్రబాబు

**తాడేపల్లి:** ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్‌క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు. ఆలయ భూములను కాజేసేందుకు రాత్రికి రాత్రే చదును చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం దారుణమని అన్నారు. చంద్రబాబు అండతో, ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న ఈ దురాగతాన్ని న్యాయపోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే... హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విలువైన ఆలయ భూములను పద్ధతి ప్రకారం తమ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోంది. మచిలీపట్నంలోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌లకు ఎలా కేటాయిస్తారు? గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరిన ఈ ఈ ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలు కేటాయించి వైయస్ జగన్ జీర్ణోద్ధరణ చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం విలువైన ఆ ఆలయ భూములు కబ్జా చేసేందుకు కలెక్టర్‌ని అడ్డం పెట్టుకుని పావులు కదుపుతోంది. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకిచ్చిన ఈ భూముల్లో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో రాత్రికిరాత్రే కంకర, మట్టి, ఇసుక తరలించి లెవలింగ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా చేసిన ఈ భూకేటాయింపులను హిందూ ధర్మపరిరక్షణ సంఘాలు చూస్తూ ఊరుకోవు. ఒక్క గజం భూమి కూడా కబ్జా కానివ్వం. ఈ భూముల వ్యవహారంపై అవసరమైతే న్యాయస్థానాల్లోనే వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.

**సనాతన ధర్మ పరిరక్షకులు దీనిపై స్పందించాలి:**

మచిలీపట్నంలో గొడుగుపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిని దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగా 35 ఎకరాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పేరిట, మరో 5 ఎకరాలను గోల్ఫ్ క్లబ్ ఏర్పాటు పేరిట భారత్ గోల్ఫ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించాలని సూచిస్తూ స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయడం అనుమానాస్పదంగా కనిపిస్తోంది. సీఎం చంద్రబాబు అండతో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో కలెక్టరే ఈ భూపందేరం వ్యవహారాన్ని దగ్గరుండి నడిపిస్తున్నారు. కూటమి నాయకులు ఆలయ భూములను కాజేస్తున్నారని మేం చేసే ఆరోపణలు కాదు.. టీడీపీ అనుకూల పత్రిక ఆంధ్రజ్యోతిలో కూడా



'అయ్యో సామీ' పేరిట కథనం ప్రచురించింది. విజయవాడ ఉత్సవ్ పేరుతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం దేవాదాయ శాఖ భూములిచ్చేయడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేసుకునే బీజేపీ నాయకులు, ఆలయ భూములను అప్పనంగా కట్టబెట్టేస్తుంటే చోద్యం చూడటం ఆశ్చర్యకరమైన విషయం. దీనికి బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఎంపీ పురంధీశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమాధానం చెప్పాలి. రిక్రియేషన్ ముసుగులో పేకాట ఆడుకోవడం కోసం భూములు కట్టబెట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? ఎన్నికల్లో ఓట్ల కోసమే దేవుడి పేరు వాడుకుంటారా?

**ఆలయ అభివృద్ధికి రూ.1.80 కోట్లు కేటాయించిన వైఎస్ జగన్:**

కలెక్టర్ లేఖ రాసిందే తడవుగా రాత్రికి రాత్రే ఈ ఆలయ భూములను చదును చేసేశారు. ఇప్పటికే ఆ భూములను వేలం ద్వారా పలువురు రైతులు కౌలుకు పొందారు. బొర్రా రవికి ఏడెకరాలు, అబ్బూరి శ్రీనివాసరావు, అనుముల రామారావుకి, ఈపూరు నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తులకు వ్యవసాయం చేసుకోవడానికి మే 15న కౌలుకు అనుమతులు ఇచ్చారు. వారి కౌలు గడువు ముగియక ముందే ఆఘమేఘాల మీద ఈ భూములను స్వాధీనం చేసుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గోల్ఫ్‌కోర్ట్‌లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. 2017 లోనే ఈ ఆలయ భూములు కాజేయాలని టీడీపీ నాయకులు స్కెచ్ వేసుకున్నారు. అందులో భాగంగానే శ్రీ వేకంటేశ్వరస్వామి ఆలయాన్ని విజయవాడ దుర్గగుడికి అడాప్ట్ చేశారు. ఈ నేపథ్యంలో 2019లో టీడీపీ ఓడిపోవడంతో ఈ దోపిడీకి బ్రేకులు పడ్డాయి. ఆ తర్వాత నాటి మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం పరిధి నుంచి తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి ఈ భూములను తీసుకొచ్చారు. పాడుపడిపోయి, దూపదీప నైవేద్యాలకే కరువైన ఈ గుడికి నాటి సీఎం వైయస్ జగన్ రూ.1.80 కోట్లు కేటాయించి చినజీయర్ స్వామితో అభివృద్ధి పనులు ప్రారంభింపజేశారు. ఒకపక్క మేం హిందూ ధర్మాన్ని పరిరక్షించేలా ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుంటే, కూటమి నాయకులు మాత్రం ఆలయాల పేరిట ఉన్న విలువైన భూములపై కన్నేసి దోచుకునే పనిలో పడ్డారు.

అమరావతిలో వేల ఎకరాలు ఉన్నాయి కదా ఏమయ్యా సనాతనీ మాట్లాడు..

**ఆలయ భూముల పరిరక్షణకు న్యాయపోరాటం:**

ఏదైనా భూకేటాయింపులు నిబంధనల ప్రకారం జరగాల్సిందే. ఇష్టారాజ్యంగా కేటాయింపులు చేస్తామంటే వైఎస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు. బీజేపీ, వీహెచ్‌పీ మాతో కలిసొచ్చినా రాకోపోయినా పర్లేదు.. భూకేటాయింపులు ఆగేదాకా పోరాడతాం. జరగని తప్పులు జరిగినట్టుగా చూపించడానికి దీక్షలు చేసిన పవన్ కళ్యాణ్, తాను భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే చూస్తూ కూర్చోవడంపై అనుమానాలు కలుగుతున్నాయి. దీనిపై వైయస్సార్సీపీ తరపున న్యాయపరంగా పోరాడతాం. భూమిని చదును చేయడానికి ఇసుక, కంకర, మట్టి తరలించిన వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఒక్క గజం స్థలం అన్యాక్రాంతమైనా ఊరుకునేది లేదు. పనులను అడ్డుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులను ఎంపీ కేసినేని చిన్ని మనషులు బెదిరిస్తున్నారు. పోలీసులు దీనిపై తక్షణం కలగజేసుకుని చదును చేసే పనులు ఇక్కడితే ఆపేయించాలి.

## చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం.. ఇకపై రోజూ తిరుపతి-షిర్డీ రైలు సర్వీసు

**అమరావతి:** తిరుపతి-షిర్డీ మధ్య రోజూ రైలు నడపాలని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఇప్పటి వరకు తాత్కాలికంగా నడిచే సర్వీసును రెగ్యులర్ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. తిరుపతి-షిర్డీ మధ్య 07637/07638 నంబర్ రైలును ఇకపై రోజూ నడపనున్నట్లు వెల్లడించింది. ఈ రైలు.. రేణిగుంట, ధర్మవరం, రాయచూర్, షోలాపూర్, దౌండ్ మీదుగా రాకపోకలు సాగించనుంది. తిరుపతి-షిర్డీ మధ్య రైలు నడపాలని ఇటీవల సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. తాజాగా ఆయన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది.

## సంపాదకీయం

# ప్రపంచాన్ని కుదిపేసిన వివేకానంద 'చికాగో ప్రసంగం'

11 సెప్టెంబర్ 1893 రోజున విశ్వ సర్వమత మహా సమ్మేళనంలో (పార్లమెంట్ ఆఫ్ ది వరల్డ్స్ రిలిజియన్స్) భారతీయ వేదాంతి స్వామి వివేకానంద ప్రసంగం ప్రపంచ మత పెద్దలందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. "మిస్టర్ అండ్ మిసెస్" అంటూ ప్రారంభమయ్యే మత పెద్దల ప్రసంగాల నడుమ, స్వామి వివేకానంద ప్రసంగం ప్రారంభిస్తూ "డియర్ అమెరికన్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్" అని ఆంగ్లంలో సంభోదించడంతో విశ్వ మత సమ్మేళన ప్రాంగణంతో పాటు చికాగో మహా నగరం అంతా కరతాళ ధ్వనులతో కొన్ని నిమిషాల పాటు మారుమోగింది. భారతీయ ఆధ్యాత్మిక వారసత్వంతో పాటు వేదాంత తత్వాలను ప్రపంచానికి పరిచయం చేసి ప్రపంచ మానవాళి మనసులను గెలుసుకోవడంలో విజయం సాధించిన వివేకానంద ప్రతిభకు గుర్తుగా 9/11 రోజున "దిగ్విజయ దినోత్సవం (దిగ్విజయ్ దివస్)" పాటించడం ఆనవాయితీగా మారింది. స్వామి ప్రసంగం ఆసాంతం విశ్వ మానవాళి అంతటికీ ప్రధానంగా ఒకే మతం ఉండాలని, అది మానవీయత అనే మతం కావాలని కోరడం, ప్రపంచ జనాభా మొత్తం విశ్వ కుటుంబంలో సభ్యులు మాత్రమే అని తెలుసుకోవాలని వివరించడం వసుదైక కుటుంబ భావనకు ఊపిరి పోయింది. అమెరికాతో పాటు ప్రపంచ మానవాళి నీరాజనం పలికిన వివేకానంద ప్రసంగం "మానవ శాంతియుత సహజీవనానికి, పరమత సహనశీలతకు పునాదులు వేసేది" మాత్రమే మతం అని ఉద్ఘాటించారు. భారతీయ హిందూ ధర్మం అన్ని మతాలను సముచితంగా గౌరవిస్తుందని, అన్ని మతాల గమ్యాలు మానవీయతను మాత్రమే బోధిస్తున్నాయని, హిందూ మత సహృదయాన్ని ఆవిష్కరించిన మహా ప్రసంగం అది. వివేకానందుడి విజ్ఞాన వివేక వాక్పటిమ, విలక్షణ వ్యక్తిత్వం, హిందూ ధర్మం పట్ల లోతైన అవగాహన, నిజాయితీతో కూడిన బోధనలు విశ్వ మత మహా సమ్మేళనంలో పాల్గొన్న మత ప్రతినిధులకు కనువిప్పుగా నిలిచాయని నాటి అమెరికా పత్రికలన్నీ ప్రశంసించడం ఓ అద్భుత సందర్భం. భారతీయ ఆత్మ, రుషుల ప్రతిధ్వని, సద్గురువు రామకృష్ణ పరమహంస స్వరం, నాగరికత పునరుజ్జీవన అవసర ఆవేదన, ప్రపంచ మానవాళి పట్ల సామరస్యం, మానవీయ తత్వాలను ఆవిష్కరించిన ఏకైక అద్భుత చికాగో ప్రసంగంగా ఖ్యాతి గాంచింది. హిందూ సూక్తులు, భగవద్గీత శ్లోకాలను ప్రస్తావన చేస్తూ మానవులు భగవంతుడిని చేరుకోవడానికి అసలైన మార్గాలను తన ప్రసంగంలో వివరించారు వివేకానంద స్వామి. సర్వమతాలకు, అన్ని దేశాలకు చెందిన శరణార్థులను, పీడిత మానవాళిని తన అక్కున చేర్చుతున్న భారతదేశ పౌరుడిగా తను గర్వపడుతున్నానని స్వామి గంభీరంగా ప్రసంగాన్ని కొనసాగించడం అందరిని ఆనంద డోళికల్లో ముంచి వేసింది. ఒకరి మతం గొప్పది, మరొకరి మతం చిన్నది అంటూ విభజన ఏదీ లేదని గుర్తు చేస్తూనే అన్ని మతాలు ఒకే విధంగా సహనశీలతను, సత్య మార్గాన్ని ఉద్భోదిస్తున్నాయని గుర్తు చేయడం విశేషం. ప్రపంచంలో ప్రవహిస్తున్న అన్ని నదుల గమ్యస్థానం సముద్రమే అని గుర్తు చేస్తూ, అన్ని మతాల బోధనలు మానవీయ సముద్రంలోనే కలవాలంటూ గీతాసారాన్ని స్పష్టంగా వివరించారు. మతాభిమానం ముదిరి దురభిమానంగా మారితే అశాంతి మొలుస్తుందని, హింస ప్రేరేపించబడుతుందని అన్నారు. మతం మూర?త్వంగా మారకూడదని నొక్కివక్కానించారు. మత విభేధాలు రక్తం చిందించకూడదని, మత పరమత అసహనాలు ప్రపంచ శాంతి పావురాన్ని గాయపరుస్తాయని గుర్తు చేసారు. సెప్టెంబర్ 09, 2001 రోజున అల్-ఖైదా ఉగ్రవాద ఆత్మాహుతి దళం అమెరికాలోని న్యూయార్క్ నడిబొడ్డున నిర్మితమైన వరల్డ్ ట్రేడ్ సెంటర్ 110 అంతస్తుల ట్విన్ టవర్స్‌ను నాలుగు విమానాలతో విస్పోటన దుర్ఘటనకు పాల్పడడంతో రెండు టవర్స్ పేకమేడల్లా కుప్పకూలి పోవడంతో 2,996 వరకు సామాన్యులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు దాదాపు 25,000 మంది గాయపడడంతో ప్రపంచమంతటా ఒక్కసారి ఉలిక్కిపడింది, అమెరికా దిమ్మ తిరిగింది. తీవ్రవాదులు లక్ష్యంగా చేసుకున్న పెంటగన్, యూఎస్ క్యాపిటల్ బిల్డింగులు మాత్రం ఉగ్ర విస్పోటనాల నుంచి తప్పించుకోగలిగాయి. సెప్టెంబర్ 11, 1893 రోజున విశ్వ శాంతికి సర్వ మతాలు బాటలు వేయాలన్నా వివేకానంద చికాగో ప్రసంగం ఒక వైపు, సెప్టెంబర్ 11, 2001 రోజున ట్విన్ టవర్స్ కూల్చి వేత మరో వైపు చరిత్ర పుటల్లో నిలిచి పోయాయి. ఎప్పటికైనా ఉగ్ర ఒసామాలు ఓడాల్సిందే అని, విశ్వ శాంతికి మానవీయ బాటలు వేయమన్న వివేకానందుల బోధనలు విజయం సాధించాల్సిందే అని గుర్తుంచుకోవాలి. భారతీయ ఆధ్యాత్మిక హృదయాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరించిన స్వామి వివేకానంద ప్రసంగం ప్రపంచ శాంతికి దారి దీపంగా నిలవాలని కోరుకుందాం. పరమత సహనమే మన నినాదమని ఏకరువు పెడదాం.

# మానసిక ఆరోగ్యాలతో సతమతమవుతున్న ప్రపంచం!

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి. మానసిక రుగ్మతలకు చికిత్స అందించని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉన్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక



పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది. మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 డాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 డాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఊనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది. నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్ధంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ-ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి-ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

# ఇంజనీరింగ్ శిఖరం వేపా కృష్ణమూర్తి

వేపా కృష్ణమూర్తి (సెప్టెంబర్ 13, 1910 %-% సెప్టెంబర్ 9, 1952) ఆధునిక భారతదేశ నిర్మాణంలో విశిష్టమైన స్థానం సంపాదించిన గొప్ప తెలుగు ఇంజనీరు. తక్కువకాల జీవితం గడిపినా, తన మేధస్సు, కృషి, దూరదృష్టి వల్ల దేశ అభివృద్ధికి అంకితమైన మహోన్నత సేవలను అందించారు. ముఖ్యంగా నదుల అనుసంధానం, ఆనకట్టల నిర్మాణం, జలవనరుల వినియోగంలో ఆయన చూపిన ప్రతిభ అపూర్వం. 1910లో శ్రీకాకుళం జిల్లా పార్వతీ పురంలో వేపా అచ్యుతం వెలనాటి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కృష్ణమూర్తి, బాల్యం నుంచే గణితం, శాస్త్ర విజ్ఞానాలపై ఆసక్తి చూపించారు. ప్రాథమిక విద్యను మచిలీపట్నంలో పూర్తిచేసి, మద్రాస్ విశ్వ విద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. చదువులో ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ బంగారు పతకాన్ని సాధించారు. ఆ కాలంలో అరుదైన ఇండియన్ స్టేట్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా రెండవ ర్యాంక్ సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. తరువాత ఇంగ్లాండ్‌లో శిక్షణ పొంది ఆధునిక ఇంజనీరింగ్ పద్ధతులు, నీటిపారుదల, నదుల నిర్వహణ విధానాల్లో లోతైన పరిజ్ఞానం సంపాదించారు. 1932లో రైల్వే శాఖలో ఉద్యోగం ప్రారంభించి విద్యుత్ సరఫరా విభాగంలో వినూత్న ఆలోచనలు ప్రతిపాదించారు. ఆయన రూపకల్పన చేసిన పథకాలు విశేషంగా ప్రశంసించ బడ్డాయి. తరువాత ప్రజా నిర్మాణాల శాఖలో చేరి తన కృషితో అతి తక్కువ కాలంలోనే ఉన్నత స్థానాలను అధిరోహించారు. 1946లో కేవలం 38 ఏళ్ల వయసులోనే హైదరాబాద్ రాష్ట్రానికి ముఖ్య ఇంజనీరుగా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఆయన సాంకేతిక పటిమ, పరిపాలనా నైపుణ్యం మరింతగా వెలుగులోకి వచ్చాయి. ఆయన ప్రధాన కృషిలో కృష్ణా నది ప్రాజెక్ట్‌కి సంబంధించిన ప్రణాళికలు విశిష్టమైనవి. పాత అనికట్ వరదలతో దెబ్బతిని విచ్ఛిన్నమవుతున్న సమయంలో ప్రాజెక్టు పునర్నిర్మాణ అవసరాన్ని స్పష్టంగా ప్రతిపాదించారు. ఆధునిక పద్ధతులతో కొత్తగా ఆనకట్ట నిర్మించాలని సూచించారు. ఈ ఆలోచన ఆధారంగానే తరువాత ప్రసిద్ధి చెందిన ప్రకాశం బ్యారేజ్ నిర్మాణం జరిగింది. 1954%-%1957 మధ్యకాలంలో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్ట్ లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, డెల్టా ప్రాంత వ్యవసాయాభివృద్ధికి పునాది వేసింది. ఆయన చూపిన దూరదృష్టి లేకపోతే ఇంత విస్తృత స్థాయిలో నీటి పారుదల సౌకర్యాలు సాధ్యమయ్యేవి కావు. దురదృష్టవశాత్తు, 1952 సెప్టెంబర్ 9న ఆయన తన విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోయారు. వరదలతో ప్రమాదకరంగా మారిన కృష్ణానదిలో పరిస్థితిని పరిశీలించేందుకు లాంచీ ద్వారా వెళ్లిన సమయంలో గండిలో చిక్కుకుని మరణించారు. ఆ క్షణం ఆయన వ్యక్తిగతంగా విషాదకరమైనా, దేశ నిర్మాణానికి త్యాగబాధక ఘట్టంగా నిలిచింది. వేపా కృష్ణమూర్తి కేవలం ఇంజనీరు మాత్రమే కాకుండా, సమాజ ప్రయోజనాలకోసం సాంకేతికతను వినియోగించాలన్న సంకల్పంతో కృషి చేసిన దూరదృష్టి గల మేధావి. నదుల అనుసంధానం ఆలోచనను ముందుగానే ప్రతిపాదించి, నీటి కొరతను అధిగమించడానికి శాశ్వత పరిష్కార మార్గాలను సూచించారు. గ్రామీణాభివృద్ధి, సాగునీరు, తాగునీటి వనరుల అందుబాటు కోసం చేసిన ఆయన ప్రయత్నాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. కేవలం 42 ఏళ్ల వయసులోనే ఆయన జీవితం ముగిసి పోయినా, తెలుగు ఇంజనీరింగ్ ప్రతిభకు ఆయన చిరస్థాయి స్ఫూర్తిగా నిలిచారు. ఆయన జీవితం ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది – జ్ఞానం, విజ్ఞానం వ్యక్తిగత ప్రగతి కోసం మాత్రమే కాకుండా, సమాజ హితానికి వినియోగించ బడాలి. వేపా కృష్ణమూర్తి త్యాగం, సేవ, దూరదృష్టి నేటికీ ఇంజనీర్లకు ఆదర్శం, తెలుగు గర్వకారణం.

# అసలు సిసలైన ప్రజాస్వామిక వాది రావి

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951-52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరఫున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏకసభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండేవి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతినిధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని ఆ సందర్భంలో నిర్ణయించారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 – సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతి కోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి – భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరాబాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన.

# అనంతసాగరం గ్రామ పంచాయతీ లో ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలి.

**సెప్టెంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అనంతసాగరం గ్రామ పంచాయతీ లో ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ అనంతసాగరం శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అనంతసాగరం నందు పంచాయితీ నీళ్ళు ఎర్రగా వస్తున్నాయని, నీళ్ళు లో బ్లీచింగ్ వేయాలని అన్నారు. పంచాయతీ లో శుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు.గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పారిశుధ్యం చర్యలు మెరుగు పరిచి అనంతసాగరం, సంజీవనగరం గ్రామలోనీ విధులలో బ్లీచింగ్ చలాలని అన్నారు.అలాగే సంజీవ నగరం గ్రామంలోని విధులలో ,అనంతసాగరం సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కాలని, కాలని, పూసల కాలని లలో సిమెంట్ రోడ్లు నిర్మించలని అన్నారు.అనంతసాగరం కాలని లో మంచి నీటి సమస్య ఎక్కువగా ఉన్నదని మంచినీటి సాకర్యం కల్పించాలి అన్నారు.జల జీవన్ పనులు పూర్తి చేయించి



అనంతసాగరం, సంజీవ నగరం గ్రామాల ప్రజలకు పెన్నా నీరు సరఫరా చేయాలని అన్నారు. పంచాయతీ లో కొన్ని విద్యుత్ స్తంభాలకు విద్యుత్ లైట్లు లేవని వాటిని ఏర్పాటు చేయాలని అన్నారు.దోమల వలన జ్వరాలు వస్తున్నాయని డ్రైనేజీ లో ఉండే చెత్తను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం కార్యదర్శి . జక్రయ్య, తిరుపతి నాయుడు, నరసింహులు,సందని, వెంకటేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మా కుటుంబానికి మేము అండగా ఉంటాం

ప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యుడే
టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
టిడిపి నమ్ముకున్న ప్రతి ఒక్కరికి నాయకత్వం భరోసా ఇస్తుంది
కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబాలకి అండగా ఉండడం పార్టీ ధర్మం
కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల బీమా చెక్కును అందజేసిన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యుల లాగా చూసుకునే మంచి నాయకత్వం తెలుగుదేశం పార్టీ సొంతమని, కార్యకర్తలను కాపాడుకోవడంలో వారికి, కుటుంబానికి అండగా ఉండడంలో దేశంలోనే తెలుగుదేశం పార్టీకి మంచి పేరు ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట మండలం ఊటుకూరు పంచాయతీ గుండ్లపల్లి రామరాజు కుమారుడు గుండ్లపల్లి బాను ప్రకాష్ రాజు కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు చమర్తి జగన్మోహన్రాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన భాను ప్రకాష్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బాను ప్రకాష్ రాజు తెలుగుదేశం కార్యకర్తగా ఎంతో గొప్పగా పని చేశారని, దురదృష్టవశాత్తు కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, అయితే ఒక కార్యకర్త మరణం పార్టీతో పాటు ఆయన కుటుంబాన్ని కూడా తీరని లోటును కలిగిస్తుందని, అందుకే పార్టీ కనీసం ఆ కుటుంబ సభ్యులకైనా మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రమాద బీమా ను ఏర్పాటు చేసి కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తుందని, కార్యకర్తలకు ప్రమాద బీమా పథకాన్ని పెట్టి వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ అధినాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, భవిష్యత్ నాయకుడు శ్రీ నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుల చూసుకుంటారు కాబట్టే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని గర్వంగా చెప్పుకో గలుగు తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి గారు.

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు.సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అదనపు ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు,



మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు తెలిపారు.

## నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన మాబుపీరా అనే యువకుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందె. మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సోమవారం నాడు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాబుపీరా మరణం బాధాకరమని మృతి చెందిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక సరి అయిన సమయంలో చికిత్స అందకనే యువకుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు వాపోయారు. అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యంతో మరణం సంభవించడం బాధాకరమని సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి యువకుని మృతిపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. జిల్లా వైద్యాధికారి కి ఫోన్ చేసి ప్రజా ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించి యువకుని మృతికి కారణమైన




అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యశాలలో సిబ్బంది కొరత కారణంగానే ఈ విధంగా జరిగిందని ఆసుపత్రిలో వెంటనే వైద్య సిబ్బందిని నియమించాలని ఆమె వైద్యాధికారిని కోరారు. అలాగే రాత్రి సమయంలో ఆసుపత్రిలో విధులు నిర్వహించే నర్సులను, కాపలా కాసే వాచ్మెన్ ను నియమించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ సంతకం ఫోర్జరీ: నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నిందితుడికి వాల్మీకిపురం జే ఎఫ్ సి ఎం కోర్టు జడ్జి గురు అరవింద్ ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సోమవారం సంచలన తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి వాల్మీకిపురం ఏపీపీ శంకర్, కలికిరి సీఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గంలోని కలికిరి పట్టణానికి చెందిన శ్రీనివాసులు 2017లో స్థానిక తహశీల్దార్ సంతకం ఫోర్జరీ చేసిన కేసులో అరెస్టు అయ్యాడు. ఈ కేసులో కోర్టు కేసు పూర్వాపరాలను పరిశీలించిన పిదప నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గురుఅరవింద్ సంచలన తీర్పు చెప్పారని వారు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు.



**సెప్టెంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, అర్జీల పట్ల మానవత్వంతో కూడిన సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 515 అర్జీలు కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్త 515 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 221 , పోలీస్ శాఖకు 71 , మున్సిపల్‌శాఖకు సంబంధించి 46, సర్వేకు 31, పంచాయతీరాజ్ శాఖకు 41 అర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, డి పి ఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పిడి గంగా భవాని, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి

**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** సోమవారం గుంతకల్లు పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్లాంట్ ఫారం మూడులో గల ఫోల్ నెంబర్ 22 వద్ద గుర్తుతెలియని వృద్ధుడు అనారోగ్యం కారణం చేతను లేక వయసు నిమిత్తం మృతి చెందినట్లు గుంతకల్లు రైల్వే ఎస్సై మహేంద్రా తెలిపారు.ఇతని వయసు సుమారు 60 నుంచి 65 సంవత్సరాలు ఉండవచ్చునని అన్నారు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరికైనా గుర్తుపట్టిన యెడల గుంతకల్లు రైల్వే ఎస్సై మహీంద్రా కు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9866144616.



## చమర్తి వాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు నిప్పు పెట్టిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి.

తుమ్మల లవ కుమార్‌జిల్లా ప్రధాన కార్యదర్శి




**వీరబల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** చమర్తి వాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల కి నిప్పు పెట్టిన వారిని వెంటనే గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదు అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం చమర్తివాండ్లపల్లి లో ఉండే పాఠశాల కి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు కాలిపోయిన విద్యుత్ వైర్లు, తీర్లు, కొయ్యలు, ఫర్నిచర్,టెక్ట్స పుస్తకాలు,దాదాపుగా కాలిపోయాయి.ఎక్కువ మొత్తంలో పాఠశాలకు నష్టం వాటిల్లింది అన్నారు. ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్గ విభేదాలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ గారు స్పందించి విద్యాధికారులు కాకుండా వేరే ఇతర డిపార్ట్మెంట్లకు చెందిన వారితో కమిటీ వేసి విచారణ జరిపించడం ద్వారా నిజ నిజాలు బయటికి వస్తాయన్నారు. కావున పూర్తిస్థాయి విచారణ కమిటీ వేసి బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని పాఠశాల అభివృద్ధి కొరకు పాటుపడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించండి

**కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య ఐఏఎస్**

**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబర్ 08** కొన్ని రోజుల క్రిందట జరిగిన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయిలుగా విజయం సాధించిన జిల్లా నలుమూలలకు చెందిన యువ ఉపాధ్యాయులను కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ తరుపున జిల్లా గ్రంథాలయ సెక్రటరీ ప్రకాష్ ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య చేతుల మీదుగా శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య మాట్లాడుతూ గ్రంథాలయలను సద్వినియోగం చేసుకొని ఇష్టంగా చదువుకొని కృషి చేసి ఉపాధ్యాయులుగా ఎన్నికై విజయం సాధించిన ఈ ఉపాధ్యాయులు తమ కలలు మరియు తమ కన్నవారు కన్న కలలను నిజం చేసుకున్నారని కొనియాడారు . వీరి బాటలోనే ప్రతి ఒక్కరు కూడా తమ జీవితాల్లో తమ లక్ష్యాలను సాధించుకోవాలని ముఖ్యంగా



కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు, ఉద్యోగాలు సాధించడానికి సిద్ధం అవుతున్న వాళ్ళు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ప్రకాష్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ప్రకాష్ గూడూరు గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, మరియు వివిధ గ్రంథాలయాల అధికారులు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# “మీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి పోలీసు కుటుంబం ఎప్పటికీ మర్చిపోదు”

**అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు.**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, ఆగష్టు నెలలో పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ 2072 నాయబ్ ఉస్మాన్ ఘనీ ఖాన్ గారికి, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనమైన “ఆత్మీయ వీడ్కోలు” కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ శ్రీ యం. వెంకటాద్రి గారు, పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ “ఒక పోలీసు అధికారి జీవితం కేవలం ఉద్యోగం కాదు అది ఒక త్యాగయాత్ర. దాదాపు 39 సంవత్సరాల కాలం మీరు వేసిన ప్రతి అడుగు, ధరించిన ప్రతి యూనిఫాం, మీ కృషి, క్రమశిక్షణ, నిజాయితీ ఇవన్నీ పోలీసు చరిత్రలో నిలిచిపోతాయి. చట్టం కోసం, ప్రజల కోసం మీరు చేసిన త్యాగం అమూల్యం. మీ విధుల్లో మీరు చూపిన ధైర్యం, ఓర్పు, అంకితభావం అందరికీ ఆదర్శం అన్నారు. “మన విధులు సులభం కావు. కుటుంబానికి దూరంగా, పండగలు, వేడుకలు మిస్ అవుతూ, ప్రాణాలకే ముప్పు ఉండే పరిస్థితుల్లో పనిచేయాల్సి వస్తుంది. మీరు ఈ సవాళ్లన్నిటినీ ఓర్పుతో ఎదుర్కొన్నారు. మీ కుటుంబం చూపిన సహనం, మద్దతు కూడా ప్రశంసనీయం. నిజంగా, ఈ వీడ్కోలు మీకే కాకుండా, మీ కుటుంబానికీ గౌరవం అన్నారు.” “పదవీ విరమణ అనేది చివరి అడుగు కాదు ఇది కొత్త జీవితానికి ఆరంభం. ఇక మీ శేష జీవితాన్ని ఆరోగ్యంతో, ఆనందంతో, కుటుంబ సభ్యులతో



గడపాలని కోరుకుంటున్నాను. మీరు ఎప్పటికీ మన పోలీసు కుటుంబంలో భాగమే. ఏ అవసరమైనా, ఎప్పుడు కావాలన్నా మేము మీకు అండగా ఉంటాం” అని హామీ ఇచ్చారు. మీకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ త్వరగా అందేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు ఏఎస్ఐ గారిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఇంత గౌరవం మర్చిపోలేను. ఏఎస్ఐ ఉస్మాన్ ఘనీ ఖాన్ గారు. “నా జీవితంలో ఇంత గౌరవప్రదంగా, ఆత్మీయంగా వీడ్కోలు పలకడం ఒక మరపురాని క్షణం. అదనపు ఎస్పీ గారికి, నా సహచరులకు, పోలీసు కుటుంబానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు” అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, క్రైమ్ ఇన్స్పెక్టర్ యం.చంద్రశేఖర్, డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ యం.తులసీరామ్, ఆర్ఐ లు, వి.జె.రామకృష్ణ, యం.పెద్దయ్య, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్కంద గార్డియ పార్కు స్థలాన్ని కాపాడండి అవాజ్ కమిటి డిమాండ్

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 8** కర్నూలు మండలం పంచలింగాల గ్రామం సమీపాన ఉన్న స్కందా వెంచర్ లోని పార్కు స్థలము దాదాపు రెండు ఎకరాల భూమిని కేటాయించిన స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేసి అక్రమ నిర్మాణాలు చేయాలని పూనుక్కున్నారని దాన్ని తక్షణమే తమరు జోక్యం చేసుకొని ఆపాలని కలెక్టర్ గారికి ఆవాజ్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి ఇక్బాల్ హుస్సేన్ ఎస్ ఎం డి షరీఫ్ లతో పాటు స్థానికులు అయినటువంటి ఈశ్వర్ రావు మజీద్ ,నజీర్ ,జావేద్, సీ హెచ్ వీరాంజనేయ శర్మ, అవేజ్, కలీం ,ఏ ప్రసాద్ లు కలసి కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమణా నిర్మాణాలు తక్షణమే ఆపేటట్లు తమరు కఠినంగా చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆ స్థలమును కాపాడడం కోసం అవసరమైతే పోలీసులకు ఆదేశాలనుఇవ్వాలని ఈ రకంగా అక్రమ నిర్మాణాలను చేయాలనే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇది స్కంద వెంచర్ లో నివసించే వారందరి కోసమని దీంట్లో అన్ని మతాలవారు, వర్గాల వారు ఉన్నారని అక్కడ మసీదు, చర్చి,దేవాలయాలు ఉన్నయని ఎవరికి నచ్చిన మతాన్ని వాళ్ళు స్వీకరించి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జీవిస్తున్నారని అటువంటి వారిలో కి స్కంద గార్డియ వెంచర్ పార్కు కోసం ప్రజల సౌకర్యార్థం తీసి పెట్టిన ఈ స్థలంలో కొంతమంది అక్రమణా దారులుచోర బడివారి మధ్య విభేదాలను సృష్టించాలని చూస్తా ఉన్నారని తక్షణమే దాన్ని ఆపాలని వారు కోరారు. ప్రజల సౌకర్యార్థం పెట్టిన ఈ పార్కులో ప్రైమరీ హెల్త్ సెంటర్ గాని ప్రైమరీ స్కూల్ గానీ అంగన్వాడి కేంద్రం గానీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే మా వెంచర్లో పార్కు స్థలాన్ని కబ్జా చేయాలనుకునే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఆక్రమణదారుల నుండి మా పార్కు స్థలాన్ని కాపాడాలని వారు కలెక్టర్ ని కోరారు . స్పందించిన జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ డిపిఓ అధికారి గారికి పిలిపించి గంధ గార్డియ వెంచర్ స్థలంలో పర్యటించి అక్కడి సమస్యను తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలని ఆక్రమణదారులపై పట్టణమైన



చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశాలను ఇచ్చారు ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, కే విజయ్, అబ్దుల్ రసూల్ ,ఎస్ కలాం, డిఎండి మసీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 ఫిర్యాదులు

**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారు వీరి ఆధ్వర్యంలో**

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 08** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి. క్రిష్ణగిరి మండలం కటారు కొండ దగ్గర ఉన్న పులి చెర్ల లలో ఉన్న 11 ఎకరాల పొలాన్ని ఆక్రమించుకోవాలని పులి చెర్లకు చెందిన దాసరి మధు బెదిరింపులకు పాల్పడుతున్నాడని మంత్రాలయం మండలం, చిలకలడోన గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు. నా మొబైల్ లో ఇన్ స్టా గ్రాంలో రీల్స్ చూస్తుండగా జాబ్ గురించి హైదరాబాదు కు చెందిన జి. కె సాఫ్ట్ వేర్ గ్రూప్ కంపెనీ పేరుతో వాట్సాప్ లో మెసేజ్ పంపి, క్వాలిఫికేషన్ , నా పేరు అడిగి రూ. 12,600 తీసుకోని మోసం చేశారని కర్నూలు కు చెందిన సుకన్య ఫిర్యాదు చేశారు. అనంతపురం కు చెందిన జయచంద్ర బెంగుళూరు లో ప్రవేట్ ఉద్యోగం చేస్తూ ఉద్యోగం ఇప్పిస్తానని లేదా లోన్ ఇప్పిస్తానని చెప్పి రూ. లక్ష తీసుకొని మోసం చేశాడని కర్నూలు కు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. నా మొబైల్ కు పిఎం కిసాన్ పేరుతో ఎపికె ఫైల్ వచ్చిందని నా యొక్క ఫెడరల్ బ్యాంకు ఖాతా నుండి రూ. 55 వేలు , యూనియన్ బ్యాంకు ఖాతా నుండి రూ. 10 వేలు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకున్నారని రికవరీ చేసి ఇవ్వాలని కర్నూలు, కల్లూరు మండలం కు చెందిన సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. కోడుమూరు రోడ్డులో ఉన్న 18 సెంట్ల స్థలాన్ని కబ్జా చేసిన మురళీమోహన్ , కంట్రాక్టర్ జాన్ ల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, షరాఫ్ బజార్ కు చెందిన వెంకటనారాయణ ఫిర్యాదు చేశారు. నా పొలానికి రస్తా ఇవ్వకుండా కుర్వ నరసింహులు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గోనెగండ్ల మండలం, హెచ్. కైరవాడికి చెందిన భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నా ఇల్లు 5 నెలలుగా ఖాళీగా ఉంచాను. నేను అద్దెకు ఇవ్వలేదు, నా కుమారుడు ఆర్మీలో పని చేస్తున్నాడు. నేను అక్కడికి వెళ్ళాను. నా ఇంటిలోకి తెలియని వ్యక్తి చేరి నివాసం ఉంటూ, ఖాళీ చేయకుండా



ఇబ్బందులకు గురి చేస్తున్నాడని , ఆర్మీలో పని చేస్తూ రిటైర్ అయిన కర్నూలు, మహలక్ష్మీ నగర్ కు చెందిన జయరామిరెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సీఐ లు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి హరితమ్మ గారు




**చిన్నమండెం సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం పడమటికోన గ్రామం వడ్డిపల్లి శ్రీ గురప్పస్వామి ఆలయంలో భారతంతోపుకు చెందిన యల్లప్పగారి శివయ్య నాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ గారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మూగి రెడ్డప్ప సింగల్ విండో అధ్యక్షులు కోపూరు శివయ్య నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన కొత్తూరు పంచాయతీ ఉపసర్పంచ్ గాలి నరేంద్ర.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 8. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అంతగిరి మండలం. కొత్తూరు గ్రామపంచాయతీ పరిధి. శివలింగపురం డి.ఆర్ డిపో వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి. వీఆర్వో కృష్ణారావుల సమక్షంలో సోమవారం నాడు కొత్తూరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ ఉపసర్పంచ్ గాలి నరేంద్ర. పీసా కమిటీ కార్యదర్శి భీమవరపు గంగులు డిపో పరిధిలో ఉన్న లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నరేంద్ర మాట్లాడుతూ పేద ప్రజల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందని ప్రజాపాలనంటే ఏమిటో తెలుగుదేశం ప్రభుత్వం చూపిస్తుందని ప్రతి ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పలాలను పొందాలనిదే ప్రభుత్వ లక్ష్యమని రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ వలన ఎంతో మేలని లబ్ధిదారులు సకంగా వినియోగించుకొని డిపోల ద్వారా రేషన్ పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు డుంబారి కృష్ణ. శెట్టి వెంకటరావు. కపాటి వీరభద్రుడు. డిఆర్ డిపో సేల్స్ మెన్ భీమవరపు ముత్యాలు. తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితికి ఏ ఎన్ ఎస్ ఎస్ గుర్తింపు







**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** ఆ నలుగురు సేవా సమితి కి ఏ ఎన్ ఎస్ ఎస్ గుర్తింపు అధికారికంగా భారత ప్రభుత్వం, యువకార్యకలా పాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఎం వై భారత్తో అనుబంధం పొందినట్లు ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్ తెలియజేస్తూ ఈ గుర్తింపు రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మంజుల వెంకటేష్ మాట్లాడు తూ ఈ అనుబంధం కేవలం ఒక విజయమే కాకుండా, సమాజానికి మరింత కట్టు బాటుతో,కరుణతో, ఐక్యతతో సేవ చేయడానికి ఒక గొప్ప మైలురాయి.మా మార్గదర్శకు డిగా,స్ఫూర్తిదాయక శక్తిగా నిలిచిన జగద్గురు శంకరాచా ర్య విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీర్వాదాలు మమ్మల్ని నిస్వార్థ సేవా మార్గంలో,దేశనిర్మాణ పథంలో ముందుకు నడిపిస్తున్నాయి. మా నిస్వార్థ కార్యకర్తలు, ఉదార దాతలు,ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన శు భాకాంక్ష కులు అందరికీ హృదయపూ ర్వక కృతజ్ఞతలు.ఒక మంచి లక్ష్యానికి మనసులు ఏకమైతే, ఎలాంటి సవాళ్లనైనా విజయ వంతంగా అధిగమించగలమని మేము నిరూపించుకున్నాము. మా ధ్యేయం సేవ మా బలం ఐక్యత మా గర్వకారణం మా బృందం.నా బృందం నా గర్వం నా ప్రేరణ. కృతజ్ఞత లతో, ధృఢ సంకల్పంతో తెలియజేస్తున్నామని మంజుల వెంకటేష్ తెలిపారు.

## ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

**80 టన్నుల యూరియాని పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు**

**పలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో 140 టన్నుల యూరియా-ఏవో అమృత**



**కాకినాడ సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలో ఏవో జోకా అమృత,వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ధర్మవరం,ఏలూరు షాపుల్లో సోమవారం తనిఖీలు చేపట్టారు.ఎరువుల దుకాణాల్లో తనిఖీల్లో భాగంగా ధర్మవరం ఎరువుల షాపులో స్టాకులో వ్యత్యాసం ఉండడంతో 3 లక్షల రూపాయల విలువ చేసే ఎరువులని అమ్మకాలని నిలుపుదల చేయమని ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఏలూరు గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర ఎరువుల షాపులో రూ.8.15 లక్షల ఎరువుల ఈపాస్ మిషన్లో ఎరువుల వ్యత్యాసం కలిగి ఉండడంతో 6 కేసును నమోదు చేయడం జరిగిందని ఏవో జోకా అమృత తెలిపారు.అలాగే ప్రత్తిపాడు మండలంలో సుమారు 80 టన్నుల యూరియా ఎరువును ఏలూరు, రాయవరం,రాచపల్లి,ఒమ్మంగి, చింతలూరు ,యు. జగన్నాధపురం గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అలాగే గజ్జెనపూడి 20 టన్నులు,ఏలూరు 20 టన్నులు,ప్రత్తిపాడు మన గ్రోమోర్లో 20 టన్నుల చొప్పున ప్రైవేట్ షాపుల్లో కూడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,మండలం మొత్తంలో 140 టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి జోకా అమృత తెలియజేసారు.ఈ తనిఖీలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఐ.గోపాల కృష్ణ,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె విజయ్ కుమార్,తహసీల్దార్ జివిఎస్ లోవరాజు,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# రండి కదలిరండి రైతాంగాన్ని రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ మెడలు ఒంచుదాం

వైఎస్ఆర్ సిపి స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** నారా చంద్రబాబు నాయుడు గారూ మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరోవైపు తాజాగా ఉల్లి, చీనీ, బొప్పాయి మామిడి మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబుగారూ? ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా వైసీపీ పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం.ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. లకు, లకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబుగారు. మావైసీపీ హయాంలో ల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే సప్లైచేశాం. ల ద్వారా మార్కెట్ రేటు కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్లకోసం కాదా?మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120దాకా రైతులు అమ్ముకున్నారు .ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడింది. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్ఠంగా రూ.30 వేలు, గరిష్ఠంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకుంది. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించు కోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?మా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం




పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చుచేసి మా ప్రభుత్వం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. పంటలు, వాటికి లభిస్తున్న ధరలపై రియల్‌టైం డేటా ను మూలనపడేశారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకేల వ్యవస్థను నాశనం చేశారు. ఉచిత పంటలబీమాకు పాతరవేశారు. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మా ప్రభుత్వం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎంకిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు.

# "స్త్రీ శక్తి - సూపర్ హిట్" విజయోత్సవ సభలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు





**రాయచోటి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి(రిపోర్టర్ రాణాప్రతాప్)** రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర్లోని హెూమ్ మీటింగ్ హాల్ నందు ఈరోజు ఉదయం 10.30 గంటలకు జరిగిన "స్త్రీ శక్తి సూపర్ హిట్" విజయోత్సవ సభ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు.ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ టీడీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేక పోయినా సూపర్ సిక్స్ అమలు పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు చాలా కృషితో ప్రజలందరికీ మేలు జరుగుతున్నది అని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి రాష్ట్రం లోని మహిళలు అందరికీ "స్త్రీ శక్తి" పథకం ద్వారా నాలుగు రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళా మూర్తులు అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వం కి మాత్రమే దక్కింది అని పేర్కొన్నారు."స్త్రీ శక్తి" అమలు కోసం ముఖ్యమంత్రి గారితో కలిసి మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" గారు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈ "స్త్రీ శక్తి" పథకం మహిళలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి చాలా కృషి చేయడం జరిగింది.దాని ఫలితమే ఈరోజు రాష్ట్రం లోని మహిళలు అందరూ ఉచితంగా బస్సు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు అని సభా ముఖంగా పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ గట్టిగా కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ప్రజలకు ఏ కష్టం వచ్చినా మండిపల్లి కుటుంబం వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందని, పేద ప్రజలకు సేవ చేయడానికి మండిపల్లి కుటుంబం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, మండిపల్లి కుటుంబాన్ని ఆదరిస్తున్న మీ అందరికీ ఋణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఖ

# మరమ్మతులకు మొండిచేయి

**తాజాగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, వంతెనలు**
**నయాపైసా విదిల్చని కాంగ్రెస్ సర్కారు**
**శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల వేడుకోలు**



**ఆదిలాబాద్/నిర్మల్ :** ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ నుంచి అతి భారీ వర్షాల కారణంగా రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజలు రవాణా పరమైన ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షాలకు రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

వరదల నుంచి ద్విచక్ర వాహనాలతోపాటు ఆర్టీసీ బస్సులు, ఆటోలు అతి కష్టంగా వెళ్తున్నాయి. వర్షాలతో దెబ్బతిన్న కొన్ని రహదారులకు అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నా, ప్రధాన రహదారులతోపాటు గ్రామీణ రోడ్లను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. తాత్కాలిక పనులు కాకుండా శాశ్వత పనులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆదిలాబాద్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గల ఆదిలాబాద్ రూరల్, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, బజార్‌హత్నూర్ మండలాల పరిధిలోని 24 ప్రాంతాల్లో 43 కిలోమీటర్ల మేర రహదారులు, 28 కల్వర్టులు, 10 లో-లెవల్ వంతెనలు దెబ్బతిన్నాయి. తాత్కాలిక మరమ్మతులకు రూ.3.70 కోట్లు, పర్మినెంట్ పనులకు రూ.58.80 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు భవనాల శాఖ పరిధిలో రహదారులు, వంతెనలకు నష్టం వాటిల్లింది. ఆదిలాబాద్ గ్రామీణం, ఉట్నూర్, ఇంద్రవెల్లి, నేరడిగొండ, తాంసి, తలమడుగు మండలాల్లో 145 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. 28 కాజ్‌వేలు, 14 కల్వర్టులకు నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు. తాత్కాలిక మరమ్మతు కోసం రూ.3.15 కోట్లు, శాశ్వత పనుల కోసం రూ.70.20 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు.

## నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. జిల్లాలో 67 ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమైనట్లు గుర్తించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు.. తాత్కాలిక మరమ్మతు కోసం రూ.3 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించకపోవడంతో కొన్ని చోట్ల గ్రామస్తులే సొంత ఖర్చులతో రోడ్లకు మరమ్మతులు చేసుకుంటున్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో 22 చోట్ల రోడ్లు ధ్వంసమైనట్లు అధికారులు గుర్తించారు. 37 ప్రాంతాల్లో రోడ్లపై నుంచి వరద నీరు ప్రవహించడంతో ఆయా చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. 12 చోట్ల రోడ్లు పూర్తిగా తెగిపోవడంతో రాకపోకలు నిలిచాయి. ఆయా రోడ్లను తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు రూ.2.20 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. రోడ్లను శాశ్వతంగా బాగు చేయాలంటే రూ.13.86 కోట్లు అవసరమవుతాయని అంచనాలు పంపారు. అయితే ఆయా ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించకపోవడంతో రోడ్ల మరమ్మతు పనులు జరగడం లేదు.

## సొంతంగా రిపేర్ చేసుకున్నం

ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు పేండ్‌పెల్లి నుంచి సాథ్ గాం వరకు రోడ్డు పూర్తిగా కొట్టుకు పోయింది. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతినడంతో సాథ్‌గాం వెళ్లాలంటే గంటకు పైగా ప్రయాణం చేయాల్సి వస్తున్నది. దీంతో గ్రామస్తు లందరం కలిసి లక్ష రూపాయలు సొంతంగా వేసుకుని రోడ్డును బాగు చేసుకున్నం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకునేటోళ్లే లేరు. వీడీసీలో తీర్మానం చేసి మొరం పోసుకొని బ్లేడ్ ట్రాక్టర్‌తో రోడ్డును వేసుకున్నం. గడ్డెన్న వాగు ప్రాజెక్టు గేట్లన్నీ ఎత్తడంతో ఆ నీటి ప్రవాహానికి మా మండలంలో చాలా రోడ్లు చెడిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్లను బాగు చేసేందుకు నిధులు మంజూరు చేయాలి.

## దగదర్తి పెద్ద చెరువులో జరుగుతున్న అవినీతిని అడ్డుకోండి.



**సెప్టెంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** దగదర్తి గ్రామ చెరువు పరిధిలో యదేచ్ఛగా గత కొంతకాలం నుండి అక్రమంగా నల్లతుమ్మ చెట్లను రవాణా చేస్తూ చెరువు కట్టను ధ్వంసం చేసిన విషయంపై దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి రవీంద్రనాయుడు , నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు , మండల టిడిపి యువ నాయకులు భానుచందర్ మరియు టిడిపి శ్రేణులతో కలిసి అధికారులను కలవడం జరిగింది. అక్రమ రవాణా కోసం చెరువు కట్టను రెండు చోట్ల జెసిబి సహాయంతో ట్రాక్టర్లు లోనికి వెళ్లే విధంగా ధ్వంసం చేయడంతో సమీపంలో గల పాత హరిజనవాడ మరియు పాతూరు ప్రాంతాలు వరదల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. కొంతమంది స్వలాభం కోసం చెరువు కట్టను నాశనం చేయడం, చెరువులో ఉన్న నల్లతుమ్మ చెట్ల కట్టెలను అమ్ముకోవడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దగదర్తి - రాచర్లపాడు కెనాల్, దగదర్తి ట్యాంక్ నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు మండల తహసిల్దార్ గారికి మరియు పోలీసు యంత్రాంగానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వారికి సమస్యను సవివరంగా వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ చెరువు కట్టను నాశనం కాకుండా చూడాలని, అలాగే అక్రమంగా రవాణా చేస్తున్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు టిడిపి శ్రేణులు కంచర్ల కృష్ణ, వట్టిగుంట గోపాల్, వర్తినేని కృష్ణ, పేపర్ల సూరిబాబు, వడ్డే రమేష్, మారెళ్ళపాడు కృష్ణ, చెన్నూరు రమణమ్మ, మన్నూరు రమణయ్య, అంకబాబు, కొత్త వెంకట్రావు, ప్రభాకర్, ఎం చందు, కొత్త హజరతయ్య, ఎం వెంకటేశ్వర్లు, తిరుపతి, పెంచలయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ముదునూరి మురళీరాజుతో నరసాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు భేటీ



**కాకినాడ సెప్టెంబర్ 08 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజుతో ఆయన నివాసంలో నరసాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ మాజీ విప్,నరసాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మురళీరాజు తండ్రి రామరాజు యొక్క ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఇటీవల జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేసారు.మురళీ కృష్ణంరాజు తండ్రి రామరాజుపై పెట్టిన కేసు గురించి అడిగి తెలిసికొని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంట ఆయన సోదరుడు ముదునూరి సీతారామరాజు ఉన్నారు.

## ముస్లిం ద్రోహి చంద్రబాబు" - కాకాణి



**సెప్టెంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న గ్రీవెన్స్ డే లో మస్జీద్ ల, పర్యవేక్షణ ప్రార్థనలు నిర్వహించే ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని కోరుతూ, ఇమామ్ లు, మౌజన్ లు, శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, మైనారిటీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన ఇమామ్ లు, మౌజన్ లు "ముస్లిం ద్రోహి చంద్రబాబు" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు - జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా మసీదుల పర్యవేక్షణ ప్రార్థనలు చేసేటువంటి మౌజన్ లకు 5వేలు, ఇమామ్ లకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం అందించారు.- చంద్రబాబు ఎన్నికల్లో మౌజన్ లకు, ఇమామ్ లకు గౌరవ వేతనం పెంచుతానని మసీదుల పర్యవేక్షణ కొరకు ప్రతి నెల రూ.5000/-లు ఇస్తానని హామీ ఇచ్చాడు. - చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసినట్లు పవిత్రంగా ప్రార్థన చేసే ఇమామ్ లకు, మౌజన్ లకు కూడా ద్రోహం చేశాడు. - మస్జీద్ పర్యవేక్షణ కొరకు చందాలు ఇచ్చే దాతలు ప్రభుత్వం ఇస్తుందనే భావనతో, ముందుకు రావడం లేదు. - 14 నెలల నుండి ఇమామ్లకు, మౌజన్లకు గౌరవ వేతనం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - మైనారిటీల మైనారిటీల అభివృద్ధి మహానేత వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి గారి హయాంలోనే జరిగింది. - మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు మైనారిటీలలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు.- జగన్మోహన్ రెడ్డి గారు దుల్హన్ పథకం కింద పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందించారు.- చంద్రబాబు రాగానే దుల్హన్ పథకం నిర్వీర్యం అయిపోయింది.- సమాజం మంచి కోసం ప్రార్థనలు చేసే ఇమామ్ లకు, మౌజన్లకు అన్యాయం చేయడం చంద్రబాబుకు మంచిది కాదు.- ఇమామ్ లకు, మౌజన్లకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించాం.- జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. - చంద్రబాబు ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చేంతవరకు జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలియజేస్తున్నాం.

# రైతుల కష్టాలను, బాధలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

రైతులకు బాసటగా ఈ నెల 9న వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు..

రైతు సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్ కు వినతి, పత్రం అందించే శాంతియుత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పిలుపు

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గల కూటమి ప్రభుత్వం రైతుల బాధలను, కష్టాలను పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతు భరోసా అనేది ఒకటన్నర సంవత్సరానికి గాను రూ 7 వేలు మాత్రమే ఇచ్చారన్నారు.కేంద్ర ప్రభుత్వంతో కాకుండా సంవత్సరానికి రూ 20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నేతలు చెప్పారన్నారు. ఈ సంవత్సరంతో కలిపి రైతులకు ఇంకా రూ 33 వేలు బాకీ పడ్డారన్నారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బకాయిపడ్డ రూ 33 వేలును ఏకకాలంలోనే రైతులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఖరీఫ్ లో అన్నమయ్య జిల్లాలో 15 శాతమే పంటల సాగు.. అత్యంత దుర్భరంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు వేసుకోలేని దుర్భర పరిస్థితులు జిల్లాలో ఏర్పడ్డాయన్నారు. అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 15 శాతమే ఖరీఫ్ లో పంటల సాగు అయిందన్నారు.85 శాతం సరాసరిగా సాగుచేయాల్సిన భూములు బీళ్లుగా మారాయన్నారు. రాయచోటి నియోజక వర్గంలో ముఖ్యంగా సాగయ్యే వేరుశనగ పంట అరకొరగా సాగు కావడం చూస్తే ఎంత దుర్భర పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతుందన్నారు.ఈ ఏడాది లో మామిడి, టమాట, కర్బుజా, దోస తదితర ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలను మూటకట్టుకున్నారని,అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు వేసిన రైతులు నష్ట పోయారన్నారు.రైతుల ఇబ్బందుల దృష్ట్యా పంట వేసి నష్ట పోయిన రైతుకూ, పంట వేయలేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు కూడా ఇన్ పుట్ సబ్సిడీ అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పంటల బీమా మంజూరు ఊసేలేదని,పంటల బీమా మంజూరుపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. మంచి ఆలోచనలలో చేపట్టిన గండికోట నుంచి ప్రతి చెరువుకు సాగునీరు అందించాలన్న పనులు నలభై శాతం పూర్తయ్యాయని, ఆ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలన్నారు. తోతాపురి మామిడి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు.ఉచిత పంటల బీమా పథకాన్ని పునః ప్రారంభించాలన్నారు. అన్నదాత పోరును విజయవంతం చేయాలి... రైతుల సమస్యలు, కష్టాలను ప్రభుత్వానికి విన్నవించి వాటిని నెరవేర్చాలన్న డిమాండ్ తో, అలాగే ఇతర రైతుల సమస్యలపైన , రైతులకు మద్దతుగా రాష్ట్రంలో అనేక జిల్లాలలో నెలకొన్న యూరియా కొరత తదితర



సమస్యలపైన,రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపుమేరకు ఈ నెల 9 వ తేదీన మంగళవారం నాడు ఉదయం 9.30 గంటలకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా కలెక్టర్ కు శాంతియుతంగా వినతి పత్రం అందించే అన్నదాత పోరు కార్యక్రమంను చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని రైతు నాయకులు, రైతులు జయప్రదం చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం

4,03,228 రూపాయల ముఖ్యమంత్రి సహాయ

నిధి చెక్కులు పంపిణీ చేసిన రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి



**రాజంపేట సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారూ తెలియజేశారు. సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు పలువురి నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు కత్తి సుబ్బరాయుడు 25166, రాగి నూతల వెంకటరమణ 20254, కొప్పర్తి యానాదయ్య 232752, వెంకటసుబ్బయ్య 45798, పెంచలయ్య నాయుడు 79258, రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలు భరోసా అందిస్తామని అలాగే సీఎం సహాయ నిధి బాధితులకు ఒక వరం లాంటిదని, రాష్ట్రం అప్పులోఊబిలో ఉన్న వాటన్నిటిని పక్కనపెట్టి పేదల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పేదల పక్షపాతిగా ఈ నిర్ణయం తీసుకున్నారనన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు మాట్లాడుతూ మేము హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక మా ఇబ్బందులు చూసి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు మాకు అంత ఇంతో మేలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందనీ, కావున మన రాష్ట్ర సీఎం చం

## సీజనల్ వ్యాధులపై నిఘా ఉంచాలి

సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** సీజనల్ (కాలానుగుణ )వ్యాధులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని లక్కిరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎన్. జి. ఓ హోమ్ లో లక్కిరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల 06 పి. హెచ్. సి ల హెల్త్ అసిస్టెంట్ లతో సీసనల్ వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుచు పురుష ఆరోగ్య కార్యకర్తలు ప్రతీ రోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా మరియు జ్వరాల సర్వే లను నిర్దేశించిన ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలని, జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలని,రోగి పరిస్థితిని బట్టి రెఫెర్ చేయాలని,అనుమానిత జ్వరపీడితులనుండి కూడా సాంపిల్స్ సేకరించి పి.హెచ్. సి లోని ల్యాబ్కు కు పంపాలని మరియు పైపు లైన్ లీకేజిలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని,మరమ్మత్తులు చేయించాలని అన్నారు. గ్రామాల్లోకి అపరిశుభ్ర పారిశుధ్య వాతావరణం ఉంటే అనగా డ్రైనేజ్ బ్లాక్,దిబ్బలు, ట్యాంక్

## వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కు అదనపు బాధ్యతలు



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి ప్రతినిధి** కడప జిల్లా బీసీ సెల్ ఇన్చార్జిగా సిబ్యాల విజయభాస్కర్,నాపై నమ్మకంతో నన్ను వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ వైయస్ఆర్ కడప జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు. నా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ అభ్యున్నత కోసం శక్తికి మించి పనిచేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నా వంతు కృషి నేను చేస్తానని తెలియజేస్తున్నాను. నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాచ గొల్ల రమేష్ యాదవ్ గారికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికీ. రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి గారికి. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆకే పాట అమర్నాథ్ రెడ్డి. గారికి కృతజ్ఞత, ధన్యవాదాలు వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

## నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విజేతలైన క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్



**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని జిల్లా, జోన్ మరియు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన బాపట్ల జిల్లా క్రీడాకారులను కలెక్టర్ జె. వెంకట మురళి, సోమవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖో-ఖో పురుషుల జట్టు బంగారు పతకాన్ని సాధించగా, బాక్సింగ్ విభాగంలో 52 కేజీ, 45 కేజీ మరియు 57 కేజీ బరువుల విభాగాలలో మహిళలు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. పురుషుల విభాగంలో 52 కేజీలో కాంస్య పతకం సాధించారు. అలాగే అథ్లెటిక్స్ లాంగ్ జంప్ విభాగంలో మహిళలు కాంస్య పతకం సాధించారు. గుంటూరు ఏఎన్ఎల్లో జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొన్న ఈ క్రీడాకారులందరూ బంగారు పతకాలను సాధించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పాల్ కుమార్, జిల్లా స్థాయి క్రీడా సంఘాల సెక్రటరీలు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ! వేంపల్లె ను మరో తురకపాలెం చేయవద్దు.

హవ్వ!పారిశుధ్య సిబ్బంది భిక్షాటన చేయడమా!

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి

**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీని మరో తురక పాలెం చేయవద్దని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేంపల్లి గ్రామపంచాయతీ దుస్థితికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రధానమంత్రి గారు స్వచ్ఛభారత్ అని ,ముఖ్యమంత్రి గారు స్వచ్ఛాంధ్రప్రదేశ్ ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ,స్వర్ణాంధ్రప్రదేశ్ ,వికసిత ఆంధ్రప్రదేశ్ అని పదేపదే చెప్తుంటారు కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు .రాష్ట్రం మురికి ఆంధ్రప్రదేశ్గా ,అనారోగ్యాంధ్రప్రదేశ్గా తయారైందని ఆయన అన్నారు. కడప జిల్లా, పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం లోని,వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి అందుకు చక్కటి నిదర్శనం అని అన్నారు.వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ జనాభా దాదాపు 50 వేలు ఉంటుంది .గత ఆరు నెలలుగా రెగ్యులర్ ఈవో లేదు .వచ్చిన వారు నాలుగు రోజుల్లోనే సెలవు పెట్టి వెళ్ళిపోతున్నారు .గతంలో ముగ్గురు ఈవోలు అవినీతి ఆరోపణపై సస్పెండ్ అయ్యారు. అందువల్ల ఈవోలు రావాలంటే భయపడిపోతున్నారు. చాలా కాలంగా రెగ్యులర్ ఈవో లేనందు వల్ల పంచాయతీలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులు రాబట్టడం లేదు .దీనివలన గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేవు .అందువల్ల పారిశుద్ధ్య సిబ్బందికి ,త్రాగునీటి సరఫరా సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. పారిశుద్ధ్య సిబ్బంది గత నాలుగు రోజులుగా సమ్మెలో ఉన్నారు.వారు కుటుంబాలు పోషించుకోలేక భిక్షాటన చేస్తున్నారు. పారిశుద్ధ్యనికి ఉపయోగించే ట్రాక్టర్లకు డీజిల్ పట్టేటందుకు పంచాయతీలో డబ్బులు లేవు .డీజిల్ పట్టేవారు డీజిల్ పట్టడం పూడిపోయాయి .మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. రోడ్లన్నీ చెత్తాచెదారం ,మురికి నీటితో నిండిపోయాయి. పందులు, కుక్కలు ,ఆవులు ,దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారు. డెంగు ,మలేరియా, టైఫాయిడ్ తదితరు అంటువ్యాధులు



ప్రబలుతున్నాయి .సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంటూ దరిద్ర కేంద్రంగా దర్శనమిస్తోంది .వైకాపా హయాంలో ప్రారంభమైన భూగర్భ డ్రైనేజీ ,రోడ్ల విస్తరణ కార్యక్రమాలుఅర్ధాంతరంగానిలిచిపోయాయి .అయ్యవారిని చేయబోతే కోతిగా తయారైనట్లుంది పరిస్థితి .ప్రజలు భూలోకంలో యమలోకం చూస్తున్నారు.ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి ,స్థానిక కూటమి నాయకులు, కలెక్టర్ ,డిపిఓ ఏమాత్రం సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉంది కూటమి ప్రభుత్వం వాలకం.పరిస్థితి ఇలాగే కొనసాగితే వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ అనతి కాలంలోనే మరొక తురకపాలెం కాక తప్పదు అని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి లు హెచ్చరించారు. క్రింద పేర్కొన్న అంశాలపై వెంటనే ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని తులసి రెడ్డి ,ధ్రువ కుమార్ రెడ్డి లువిజ్ఞప్తి చేశారు. 1. వెంటనే సమర్థుడైన రెగ్యులర్ ఈవో నియమించాలి. 2. పారిశుధ్య సిబ్బందికి ,నీటి సరఫరా సిబ్బందికి వేతన బకాయిలు వెంటనే చెల్లించి ,నెలనెలా జీతాలు సకాలంలో చెల్లించాలి. 3. సంపద కేంద్రాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి. 4. అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి. 5. అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి ,కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు ,రామకృష్ణ , చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి ,వేముల మండల శాఖ అధ్యక్షులు వెంకటేశు ,అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు ,బద్రీనాథ్ ,వేమయ్య ,రవి ,వినయ్, రాఘవయ్య, బండారు వెంకటేశు,తోపురెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బ్యాంకు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ సాయి, చెన్నకేశవ, ఆదిల్, శివ, వెంకయ్య, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఒమ్మి రఘురామ్ కి ఘన సత్కారం

ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీలికుడిగా అవకాశం కల్పించిన జగన్

కాకినాడ జిల్లా జగ్గంపేట





**ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా,కాకినాడ రూరల్,ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిశీలికుడుగా ఒమ్మి రఘురామ్ ని నియమించిన సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అభిమానులు మాట్లాడుతూ రఘురామ్ పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంటే ఉంటూ పార్టీ బలోపేతానికి చాలా కృషిచేశారని,పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన తూచా తప్పకుండా పాటించారని,పార్టీ జగ్గంపేటలో ఎవరిని ఇంచార్జిగా నియమించినా వారితో కలిసి పనిచేస్తూ కార్యకర్తలకి అండగా ఉంటూ, గతంలో అప్పగించిన వైయస్సార్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా, కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడిగా, రామచంద్రాపురం,తుని అసెంబ్లీల పరిశీలకులుగా పనిచేశారని, ఎక్కడ ఎటువంటి అవినీతికి పాల్పడకుండా పార్టీ నెగ్గినా, ఓడినా ఇతర పార్టీలు వైపు చూడకుండా నైతిక విలువలతో నిబద్ధతగా వ్యవహరించారని, ఓర్పు,సహనం కలిగి ఉంటే దక్కాల్సిన గౌరవం దక్కుతుందని నమ్మకం కలిగిన వ్యక్తి రఘురామ్ అని,తన సతీమణి బిందుమాధవికి జగ్గంపేట జడ్పీటీసీగా పార్టీ అవకాశం ఇస్తే అధికారం చేపట్టిన నుండి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి తనదైన శైలిలో ప్రజలకు మంచి సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడ్డారని, ఇటువంటి మహోన్నత వ్యక్తిని పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు.

## ప్రతి కుటుంబానికి భద్రతా కవచం

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో చేరండి.

కేవలం రూ 436 వార్షిక ప్రీమియం తో రెండు లక్షలు భీమా లభిస్తుంది.

ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి దుర్గారావు.




**పోడూరు, సెప్టెంబర్8,ప్రజాజ్యోతి న్యూస్** (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).సామాన్య ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా, భారత ప్రభుత్వం 2015లో ప్రారంభించిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి పెరుగుతోందని ఈ పథకం ద్వారా కేవలం రూ.436 వార్షిక ప్రీమియంతో అనుకోని ప్రమాదం లేదా సహజ మరణం సంభవించినప్పుడు రెండు లక్షల బీమా కవచం లభిస్తుందని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు బ్రాంచ్ ఈ పథకాన్ని ప్రజలకు చేరువ చేయడంలో ముందంజలో ఉందని ఇప్పటివరకు వందలాది మంది ఈ బీమా సదుపాయాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు . మరింత మంది ఈ పథకం లబ్ధి పొందేందుకు, బ్రాంచ్ మేనేజర్ బొంతు దుర్గారావు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల , ఈ పథకంలో నమోదు చేసుకున్న మానేపల్లి గంగాధర రావు మరియు బండి శ్రీను లు ఇటీవలే అనారోగ్య కారణాల చేత మరణించారు. ఆ కుటుంబాలకు 2 లక్షల రూపాయలు చొప్పున బీమా సొమ్మును పొడూరు బ్రాంచ్ తరఫున సోమవారం ఆయన అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అనుకోని మరణం సంభవించిన కుటుంబానికి తక్షణ ఆర్థిక భద్రత లభిస్తుందన్నారు. లబ్ధిదారునికి బీమా సొమ్ము అందించడం మాకు ఆనందంగా ఉందని ప్రతి కుటుంబం భద్రత కోసం తప్పనిసరిగా ఈ పథకంలో చేరాలని ఆయన కోరారు. బ్రాంచ్ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి, ప్రజలకు పథకం వివరాలను తెలియజేస్తూ, వారికి సులభంగా బీమా పొందేలా సహాయపడు తున్నారన్నారు.18 నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు సంవత్సరానికి రూ.436 రూపాయలు చెల్లించి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం లో చేరితే 2 లక్షలు భీమా భద్రత ఉంటుందని,అలాగే ప్రతి సంవత్సరం ఆటో డెబిట్ ద్వారా వారి ఖాతా నుండి ప్రీమియం డెబిట్ అవుతుందని ఆయన తెలిపారు.ఇండియన్ బ్యాంక్, పొడూరు బ్రాంచ్ నుంచి లేదా సమీపంలోని పోడూరు మరియు జగన్నాథపురం గ్రామం లో గల బ్యాంక్ కరస్పాండెంట్ (బీసీ ) ల వద్ద, ఈ బీమా పథకంలో సులభంగా చేరవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఏబీఎమ్ ఎన్ ముని చరణ్, మీసాల పుల్లారావు, చిన్న, పోడూరు పెనుగొండ జగన్నాథపురం ల సంబంధించి దొంగ పాండు రంగ,మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం కోసం నిలబడితే బైండోవర్ కేసు పెడతారా.

సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పై బైండోవర్ కేసు తక్షణమే ఉపసంహరించుకోవాలి.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని అన్నమయ్య జిల్లా బొప్పాయి రైతులకు న్యాయం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సి. హెచ్. చంద్రశేఖర్ పై పెట్టిన బైండొవర్ కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి ప్రతినిధి** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని కోడూరు, చిట్వేలు, పెనుగులూరు, ఓబులవారిపల్లె తదితర మండలాల్లో రైతులు విస్తారంగా సాగు చేసిన బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా బొప్పాయి వ్యాపారులు, రైతుల పండించిన బొప్పాయి పంటకు న్యాయమైన గిట్టుబాటు ధర ఇవ్వాలని గత నెల రోజులు పైగాగా రైతుల పక్షాన గట్టిగా నిలబడి పోరాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి. హెచ్. చంద్రశేఖర్ పై సెక్షన్ 126 బి ఎన్ ఎస్ ఎస్ కింద రైల్వే కోడూరు పోలీసులు బైండోవర్ కేసు పెట్టి తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. పోలీసుల యొక్క ఈ దుశ్చర్యను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. బొప్పాయి రైతులకు న్యాయం చేయాలని వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరడమే చంద్రశేఖర్ చేసిన నేరంగా పోలీసులు భావిస్తున్నారు. బొప్పాయి రైతులకు న్యాయం చేయలేని ప్రభుత్వం, పోలీసులు చంద్రశేఖర్ రైతులకు మద్దతుగా నిలబడటాన్ని నేరంగా భావించి బైండోవర్ కేసు పెట్టడాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. తక్షణమే పెట్టినబైండోవర్ కేసునుపోలీసులుఉపసంహరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. రైతులు పండించిన బొప్పాయి పంటకు ప్రభుత్వం న్యాయమైన ధర ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయించిన రూ. 9/-లు ధర కూడా అమలుచేయకుండా రైతులను మోసం చేస్తున్న మధ్య దళారులు, ఢిల్లీ వ్యాపారులపై సెక్షన్ 420 క్రింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం మాటల్లో రైతుల పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ చేతల్లో మధ్య దళారులు, ఢిల్లీ బొప్పాయి వ్యాపారుల పక్షం వహిస్తున్నది. ఈ




మోసపూరిత వైఖరిని విడనాడి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. గడిచిన నెలన్నర రోజులుగా న్యాయమైన ధర కొరకు బొప్పాయి రైతులు ఆందోళన, పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందన ఆసినంతగా లేదు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి తక్షణమే అన్నమయ్య జిల్లా బొప్పాయి రైతుల సమస్యపై జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము. వి కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు కే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ.

## పిజి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి.

జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి ప్రతినిధి** పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ లక్ష్మీపతి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు 1) సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండవాండ్లపల్లి కు చెందిన రేపన గోపాల్ నేను చాలా పేదవాడిని, నా కుటుంబ పోషణ కూడా చాలా కష్టంగా ఉన్నదని నాకు వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 2)చిన్నమండెం మండలము, టి.సాకిబండ గ్రామ పరిధిలోని గుంత బజార్లో కాపురముండు షేక్ అస్మత్ బి భర్త లేట్ సాహెబ్ పీర్ నా రేషన్ కార్డు నెంబరు 2806193012, నా భర్త గారు మరణించినారు. నా కుమారుడు జీవనోపాదికి సౌదికి పోయి ఇటీవల ఇండియాకు వచ్చినాడు. నా కుమారుడు మరియు నా కోడలు గొడవలు పడి కోర్టులో కేసు వేసుకున్నారు.నాకు పించను రాకుండా చేయాలనే ఉద్దేశ్యముతో మాకు తెలియకుండా నా కోడలు మాకు రేషన్ కార్డు అవసరములేదని, మా రేషన్ కార్డు క్యాన్సిల్ చేయమని పెద్దమండ్యం తహాశీల్దారు వారికి మా రేషన్ కార్డు సరండరు చేసినది. నాకు ఆసుపత్రి ఖర్చులకు మందులకు, మాత్రలకు ఈ పించను డబ్బులే ఆధారము కావున నా మీద దయవుంచి మా రేషన్ కార్డును రద్దు పరచకుండా మా రేషన్ కార్డును, వితంతు పెన్షన్ కొనసాగనించ వలసినదిగా కోరుతూ జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 3) తుమ్మలపల్లి మండలం జంజుపెంట గ్రామం పరిధిలోని గంజి కుంట కు చెందిన ఎస్. వెంకటరమణమ్మ నాకు రెండు నెలల క్రితం వితంతు పింఛన్ మంజూరు అయిందని, నేను ఆశా వర్కర్ అయినందువలన నాకు పెన్షన్ ఇవ్వకుండా హోల్డ్ లో పెట్టారని తెలిసింది. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారని వారిని పోషించడం చాలా కష్టంగా ఉందని కావున తమరు నాపై దయ తో వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 4) రాజంపేట మండలం రామ్ నగర్ కాలనీ కు చెందిన పసుపులేటి సుబ్బమ్మ భర్త లెట్ చలమయ్య తేదీ 8.5.2009 న మరణించడం జరిగిందని, నాకు ఎలాంటి స్థిర, చర ఆస్తులు లేవని కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## వితంతు పింఛన్లు మంజూరు చేయండి

౦ డిఆర్ఓకు సిపిఐ ఇచ్చిన లబ్ధిదారుల దరఖాస్తులు



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి ప్రతినిధి** వితంతువులు ఒంటరి మహిళలు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పి మహేష్ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి లబ్ధిదారులతో కలిసి సోమవారం గ్రీవెన్స్ లో డిఆర్ఓ కు దరఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిపోయిన రాష్ట్రంలో వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళల నూతనంగా ఒక్క పింఛన్ కూడా మంజూరు చేయలేదని పింఛన్ల పంపిణీ పేరుతో ప్రభుత్వ ధనాన్ని ప్రతినెలా వృధాగా ఖర్చు పెడుతున్నారు తప్పితే రాష్ట్రంలో అర్హత కలిగి ఉన్నటువంటి వారికి ఇచ్చినటువంటి పాపాన పోవడం లేదని ఇంకా ఎన్నాళ్లు వీళ్ళు వేచి చూడాలని వారు ప్రశ్నించారు. గతంలో వితంతువు పింఛన్లు తీసుకుంటున్న అనేక కారణాలు చెప్పి చాలా వరకు తొలగించారని భర్త చనిపోయి ఎవరూ లేని వారిని ఎటువంటి కారణాలు లేకుండా వితంతువులకు పింఛను మంజూరు చేయాలని వారు కోరారు. దరఖాస్తుదారులు లచ్చుమమ్మ సుబ్బమ్మ పశు వులేటి సుబ్బమ్మ చెన్నమ్మ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకం తగ్గింపు కొరకు రైతులకు అవగాహన సదస్సు

ముఖ్య అతిథి గా మండల ప్రత్యేక అధికారి లక్ష్మీదేవి పీడి మెప్మా



**రామాపురం సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి మరియు సరస్వతి పల్లె గ్రామాల యూరియా వాడకం పై రైతులకు అవగాహన కార్యక్రమం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామాపుం మండల ప్రత్యేక-అధికారిలక్ష్మీదేవి పీడీ మెప్మా గారు హాజరై రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఒకే పంట కాకుండా ఐదు ఆరు పంటలు ప్రధాన పంట తో కలిపి వేసుకోవాలి అని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూజీవన ఎరువులు వాడాలని మరియు యూరియాను తగ్గిస్తూ యూరియా స్థానంలో నానో యూరియా వాడాలని తెలియజేశారు. రామాపురం మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయంలో పలు పంటల వ్యవసాయాన్ని పాటిస్తూ 365 రోజులు భూమిని పలు పంటలతో కప్పి ఉంచాలని మరియు పశువులను వ్యవసాయంలో అనుసంధానం చేయాలని దేశీ రకమైన విత్తనాలు వాడాలని ద్రవజీవామృతం ఘన జీవామృతం వాడాలని అవసరమైనప్పుడు మాత్రమే కషాయాలు వాడాలని రైతులకు ఖర్చులు తగ్గించాలని పిఎండిఎస్ విధానాన్ని ప్రతి రైతులు పాటించాలని తెలియజేస్తూ డెమో రూపంలో ప్రజలకు అవగాహన రూపంలో కల్పించడం జరిగిందని తెలిపారు."మాజీ మార్కెట్ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రంలో నానో యూరియాను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు దగ్గరికి తీసుకెళ్ళి మన ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు". ఈ కార్యక్రమంలో కోరమండల్ వారు రైతులు, ప్రజలు, సచివాలయం మరియు పకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

పెండింగ్ లో వున్నా 6400కోట్ల రూ. ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఉన్నత విద్యను పేదవారికి దూరం చేసే జీఓ నెం. 77,ఎయిడెడ్ విద్యను నిర్వీర్యం చేసే 42,35జీ ఓ లను రద్దు చేయాలి

సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం మరిచిన ప్రభుత్వం

రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడపలో భారీ ర్యాలీ, ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు




**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగం లోని సమస్యలను పరిష్కరించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారుసోమవారం కడప కలెక్టరేట్ వద్ద ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు మహావీర్ సర్కిల్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూ. స్కాలర్ షిప్స్, ఫీజు రియింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు, విద్యాసంస్థలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దాని ప్రభావం విద్యార్థులపైన ఉందన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి అన్నారు. ఉన్నత విద్యాలైన ఎంబిఏ, ఏంసిఏ, ఎమ్మెసి, ఏంఎ్ఏ లాంటి కోర్స్ లు చదవాలంటే గత ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ షిప్స్ ఇవ్వకుండా రద్దు చేయడానికి జీ ఓ నెం. 77 ద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారన్నారు ఆవేదన వ్యక్తం చేశారు అదే విధంగా పేద, మధ్య తరగతి వారికి అందుబాటులో వున్నా ప్రాథమిక, జూనియర్ విద్యను పేద అడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంతో ప్రయోజకరంగా ఉన్న ఎయిడెడ్ విద్యను దూరం చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం జీఓ నెం. 42,35 ను తీసుకు వచ్చిందని దాని రద్దు చేయాలని డిమాడ్ చేశారు.ప్రధానం గా కడప జిల్లాలో ఉన్నత విద్యకు నిలయమైన యోగి వేమన విశ్వ విద్యాలయంకు 100 కోట్ల రూ. కేటాయించి ఈ ప్రాంత విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రం వ్యాప్తంగా వున్నా సంక్షేమ హాస్టల్స్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న రూ 6400 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.జీ.వో. నెం. 77 రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియాంబర్స్మెంట్ వర్తింపచేయాలి. ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వర్యం చేస్తున్న జి.వో. నెం. 42,35 లను రద్దు చేయాలి. సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ చార్జీలను పెంచాలి.శ్రీ యోగివేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి 100 కోట్ల దికి 100 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు సోమవారం కడప కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమంలో %=ాఖీ% రాష్ట్ర నాయకులు సాకే హరి,జిల్లా అధ్యక్షులు శివ,యోగి వేమన యూనివర్సిటీ అధ్యక్షులు కే నరసింహుడు,నగర అధ్యక్షులు వంశీ కార్యదర్శి చెన్న కేశవ నాయకులు దినేష్ హరి,కిషోర్,సాయి, శ్రీను విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ బాపట్ల పర్యటనకు జిల్లా యంత్రాంగం సిద్ధం

సూర్యలంక బీచ్‌లో మడ మొక్కలు నాటనున్న ఉప ముఖ్యమంత్రి




**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు ప్రారంభించింది. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, పోలీసు విభాగాలతో కలెక్టర్ జె. వెంకట మురళి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కలు నాటనుండటం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి తెలుగు సినీ రంగంలో ప్రముఖ నటుడు కావడంతో వేలాది మంది ప్రజలు రానున్న అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల శాంతిభద్రతల విషయంలో ఎలాంటి లోపం ఉండకుండా ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో పోలీసులు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు చెప్పారు. బీచ్ పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి చెత్త, సీసా పెంకులు తొలగించాలని కూడా సూచించారు. హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ అమలు, స్టాల్స్ ఏర్పాటు, పంచాయతీ శాఖ డ్వామా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ. జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించమని ఎస్పీ హెచ్చరిక



**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్, ద్వారా మొత్తం 52 అర్జీలు అందినట్లు ఎస్పీ తెలిపారు. వాటిని నిర్ణిత గడువులో చట్టపరంగా శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. అత్తారింటి వేధింపులు, కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు వంటి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, పీజీఆర్ఎస్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

## అద్దేపల్లి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం వేడుక.




**పోడూరు, సెప్టెంబర్ 8,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల పాలకొల్లు నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత అరవై సంవత్సరాల క్రితం చాలా దేశాలు వెనుకబడటానికి అక్షరాస్యత లేకపోవటమే కారణం అని గ్రహించి అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో 1966వ సంవత్సరం నుండి అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించరన్నారు. అందుకోసం నిరంతరం కృషిచేస్తూ ఉందని మనదేశం లో కూడా ఆనాటి ప్రజలు పగలు పనిచేసుకుంటూ రాత్రి పూట చదువుకునేవారని ఆమె అన్నారు.వయోజన విద్యాకేంద్రాలు వయోజనులలో అక్షరాస్యత పెంపొందిన విధానాన్ని తెలియజేసారు. ఈనాడు చాలావరకు ప్రజలు చదువుకుంటున్నప్పటికీ చాలా మారుమూల ప్రాంతాలలో విద్య దూరమౌతుందన్నారు. అందుకే అంతర్జాతీయ సంస్థ యునెస్కో ప్రజలలో చైతన్యం తీసుకువస్తూ ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని,అక్షరాస్యత దశాబ్దాన్ని ప్రకటించి విద్యా వ్యాప్తికి తోడ్పడుతుంద న్నారు. అనంతరం విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించడంతో పాటు వయోజనులకు విద్య నేర్పుతామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ అధ్యాపకులు రోహిత్ కుమార్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక విద్యా రంగ సమస్యలపై "రణభేరిని" జయప్రదం చేయండి.

**-యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పిలుపు.**

**బద్వేల్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా వున్న ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 15 నుండి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న యుటియఫ్ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్ నందు రణభేరి కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్, సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాని తెలిపారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్ ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 'యోగాంధ్ర', 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్' అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలని



చేస్తున్నారని ఆరోపించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్'కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసశారని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. నిరంతరం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చివేసి, చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేసారన్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్సీ ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా , కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సమస్యలతో బాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటియఫ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు కార్యదర్శులు సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఏజాస్ అహ్మద్, శివప్రసాద్, సుదర్శన్, జి.గోపీనాథ్, కె.సుధాకర్, ఈశ్వరరావు, సుబ్బయ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వీర నాగయ్యమృతదేహం కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**రామాపురం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని చిట్లూరు పంచాయతీ మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్ తండ్రి సగినాల వీర నాగయ్య కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ ఆదివారం తెల్లవారు జామున తిరుపతి ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని వీర నాగయ్య మృతదేహానికి నివాళు లర్పించారు. మృతికి గల కారణాలుశివ శంకరును అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రామాంజనేయులు, మురళీధర్ రెడ్డి,ఆదిరెడ్డి, శంఖరరెడ్డి, హరినాథ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఫోటో. వీర నాగయ్య మృతదేహానికి నివాళు లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే.

## విద్యా, వైద్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రరావు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి న్యూస్** విద్య, వైద్యానికి అధిక ప్రాధా న్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మె ల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బయ్య చౌదరి మరియు కమిటీ సభ్యుల సహకారంతో మలకపల్లి మరియు పెద్దేవం హైస్కూల్లో విద్యార్థులకు కావ లసిన వంట సామాగ్రి మరియు కంప్యూటర్ తదితర వస్తువుల ను అందజేశారు. ముందుగా స్కూల్ ప్రాంగణంలో గల షటిల్ మరియు కబడ్డీ కోర్టుల ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులతో కాసేపు క్రీడలలో పాల్గొన్నారు. మలకపల్లి హై స్కూల్లో విద్యార్థులకు 65 వేల రూపాయలతో క్రీడాకారులకు బహుమతులు స్పోర్ట్స్ బట్ట లు, వాలీబాల్ వంటి వాటికి దాతలు సహాయ సహకారాలు అందించారు. పెద్దేవం హైస్కూ ల్లో సుమారు 75 వేల రూపా యల కంప్యూటర్ చౌదరి బృం దం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లా డుతూ గత ప్రభుత్వం నాడు నేడు లో భాగంగా సిపిఎం మరి యు విద్య కమిటీలకు ఇచ్చి అవి పూర్తిగా విద్యార్థుల అవస రాలకు ఉపయోగపడకుండా అరకొర నిధులతో సరిపెట్టింద న్నారు. మలకపల్లి హైస్కూల్ కి 16 లక్షలు నిధులు కేటాయిం చారని ఇప్పటికీ తొమ్మిది లక్ష లు ఇవ్వవలసిఉందని అన్నా రు.నిధులు కేటాయించి నప్పు డు పూర్తిగా ఇవ్వాలి కానీ అసంపూర్తిగా ఇవ్వకూడదని గత ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల్లో పేద విద్యార్థులకు విద్యను దూ రం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం కంటే నాణ్యమైన యూనిఫామ్ దుస్తులు నాణ్య మైన షూస్ పుస్తకాలు కూట మి ప్రభుత్వం విద్యార్థులకు అందించిందని అన్నారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి కార్యక్ర మంలో భాగంగా ఇద్దరు పిల్లల కి అమ్మఒడి ఇస్తా నని ఒక్కరికే సరిపెట్టారని కూటమిప్రభు త్వంఅలాకాకుండాఇంట్లోఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకి తల్లికి వందనం అందజేశామని అన్నారు. మలకపల్లి మరియు పెద్దేవం హైస్కూల్ విద్యార్థుల కు మౌలి క సదుపాయాలు అందజేసిన దాతలకు అభినం దనలు తెలియజేస్తు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు సొసై టీ అధ్యక్షులు జొన్నలగడ్డ. సుబ్బరాయ చౌదరి, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, హై స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు శ్రీ వాసవి, మద్దిపాటి. ప్రకాశరా వు, మద్ది పాటి. రామారావు, చెరుకూరి వెంకట్రావు, మద్దు కూరి. శ్రీనివా స్ (ఎర్రబ్బులు) మద్దుకూరి సోమ సుందరం, కాసాని చిట్టిబాబు, మద్దుకూరి జానకిరామయ్య, మద్దుకూరి బుచ్చిరాయుడు, మద్దుకూరి శ్రీనివాస్, గెడ్డం చిన్నబాబు (జాన్) గెడ్డం జగజ్జీవన్ రావ్, బిజెపి మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ, జనసేన ఎంపీటీసీ హరి బాబు, తిగిరిప ల్లిగోపి,సిద్దా.దుర్గాప్రసాద్,నామన చిన బూరయ్య, కోడి శంక రం, బోద పాటి. గంగరాజు, జమ్ముల నరేంద్ర, మద్దుకూరి గంగాధర్, కాజులూరి అన్నవ రం పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను హడలెత్తిస్తున్న వీధి కుక్కలు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలం క గ్రామంలోకుక్కలు ఎక్కువై స్వైర విహారం చేయడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ప్రక్కిలంకలో భాగమైన బూరలంకలో మూడ వ తరగతి చదువుతున్న మే లుం. గీతాశ్రీ పాఠశాల నుండి తిరిగి వస్తుండగా కుక్కలుదాడి చేసి గాయపరిచాయి. ఈసంద ర్భంగా స్థానికులు మాట్లాడు తూ చిన్న పిల్లలు వృద్ధులు బయటికి వెళ్లాలంటే వీధి కుక్క లు ఏ పక్క నుంచి వచ్చి దాడి చేసే ప్రమాదం ఉందని అంతే కాకుండా ద్విచక్ర వాహనాల వెంబడి పరుగులెత్తి వాహన దారులను భయభ్రాం తులకు గురి చేస్తున్నాయని అన్నారు. కుక్కలను అరికట్టే విధంగాపంచాయతీ అధికారులు చర్య లు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు

## పేదలకు అండగా ముఖ్యమం త్రి సహాయనిధి ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి, సెప్టెంబర్8, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ప్రతి పేద వానికి మెరుగైన వైద్యం అందిం చడంజరుగుతుందనికొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు అన్నారు. ప్రస్తుత కాలంలో పేద మరియు మధ్య తరగతిప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యా నికి ఖర్చు పెట్టాలంటే ఆర్థిక పరిస్థితి బాలేక నానా ఇబ్బం దులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలలో కి అందుబాటు లో లేని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహా యం అందిస్తూ పేద ప్రజలను ఆదు కోవడం జరుగు తుందని అన్నా రు. ఈ నేప థ్యంలోనే మలకపల్లి,పెద్దే వం,తాళ్లపూడి,అన్నదేవరపేట గ్రామాలకు సంబంధించి 5 లక్ష ల 43 వేల 347 రూపాయల చెక్కులను బాధితులకు అం దించడం జరిగిందని అన్నా రు. ప్రతివారం



నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరు గుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## శ్రీ శివ నర్సింగ్ కాలేజీ నందు జాబ్ మేళా కార్యక్రమం

**జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి దాసరి నాగార్జున**




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి(రిపోర్టర్ రాణా ప్రతాప్)** సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాసమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం డిఆర్ఓ మధుసూదన్ రావు తో కలిసి రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి దాసరి నాగార్జున తో కలిసి మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని, రాయచోటిలోని, శ్రీ శివ నర్సింగ్ కాలేజ్ నందు ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ దాసరి నాగార్జున గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళ ఈ నెల 10వ తేదిన నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగమేళలో తదితర జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగ మెళను సద్వినియోగం చేసుకోవాలని గారు తెలియజేసారు.ఉద్యోగ మేళ జరుగు ప్రదేశం శ్రీ శివ నర్సింగ్ కాలేజ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా తేదీ: 10-09-2025 గమనిక: ఆసక్తిగల అభ్యర్థులు క్రింద తెలుపబడిన లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ లింక్: మరిన్ని వివరములకు నంబర్లను సంప్రదించగలరు. దాసరి నాగార్జున జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, అన్నమయ్య జిల్లా

## కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు


- గత వైసిపి ప్రభుత్వంలో మహిళలకు కరువైన రక్షణ
- మహిళల ఆర్థిక స్వావలంబనే , పరిరక్షణే ధ్యేయంగా కూటమి అడుగులు
- ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చిన ఘనత వైసిపిది
- జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది
- వైసీపీ నాయకులు కూటమి పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలి
- ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- ఆమదాలవలస లో విజయవంతంగా స్త్రీ శక్తి సమావేశం
- అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు
- బ్రిడ్జి నుండి జూనియర్ కళాశాల వరకు ఐదు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ
- జనసముద్రాన్ని తలపించిన సభాప్రాంగణం
- దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన మహిళలు




**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస జూనియర్ కళాశాల ఆవరణంలో స్త్రీ శక్తి మహిళా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ మహిళలందరూ ఆమదాలవలస బ్రిడ్జి నుండి జూనియర్ కళాశాల వరకు సుమారు ఐదు కిలోమీటర్ల వరకు ఎమ్మెల్యే కూన రవికుమార్ తో కలిసి ర్యాలీ గా బయలుదేరి సభా ప్రాంగణం చేరుకున్నారు. దీంతో సభ ప్రాంగణం అంతా తెలుగు మహిళలతో జన సముద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా మహిళలు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబన ,పరిరక్షణ ధ్యేయంగా అడుగులు వేస్తుందన్నారు. దీపం 2 పథకం ,ఉచిత బస్సు ప్రయాణం ,తల్లికి వందనం ,ఎన్టీఆర్ భరోసా ,ఫించన్లు పెంపు,మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ,డ్వాక్రా మహిళలకు 10 లక్షల వడ్డీ రహిత ఋణాల కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ కరువైందన్నారు. మహిళల కోసం దిశా చట్టం అని ప్రగల్బాలు పలకడమే తప్ప ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా చేసినప్పటికీ దిశా చట్టాన్ని తీసుకురాలేని అసమర్ధుడు జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. నిర్భయ చట్టం ఉండటంతో దిశా చట్టానికి కేంద్రం అనుమతి ఇవ్వలేదని , దిశా యాప్ ఏర్పడిన తరువాత కూడా రాష్ట్రంలో 33 వేల మంది మహిళలు కనుమరుగైపోయారన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 16 వేల మంది మహిళలను గుర్తించి వారి స్వగృహాలకు పంపించడం జరిగిందన్నారు. మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో డ్రగ్స్ ,గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు కేంద్రంగా నిలిచిన ఆంధ్ర రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలోకి పెట్టిందన్నారు.గంజాయిను నిర్మూలించకుండా గతంలో పోలీసులు కూడా వైసిపి చొక్కాలు వేసుకున్నారని అందుకే వైసీపీ నాయకులతో కలిసి రాష్ట్రాన్ని డ్రగ్స్ కి కేంద్రంగా మార్చారన్నారు. కానీ చంద్రబాబు నాయకత్వంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన ఇనుప పాదంతో అడిచేస్తామని హెచ్చరించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ,ప్రతీ ఒక్క రైతుకు యూరియా అందించడం జరుగుతుందని ,వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత , డి.సి.సి.బి చైర్మెన్ సూర్యనారాయణ , మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వప్రసాద్ ,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్,పి. ఏ.సి.ఎస్ అధ్యక్షురాలు సుమ్మ మాధవి , జిల్లా పార్టీ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత , మాజీ కౌన్సిలర్ కింజరాపు సుప్రియ ,పొందూరు మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, మండల పార్టీ హారిక , ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు ,రెండవ ఎంపీటీసీ అనకాపల్లి వాణి ,పి. ఏ .సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ , న్యాయవాది తమ్మినేని విద్యాసాగర్ ,టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్ , , మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి ,బీజేపీ నాయకులు సూరపు నాయుడు ,ఏపీయంలు నారాయణ రావు , రామ్మూర్తి ,గురుగుబెల్లి శ్యామల రావు , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు ,మున్సిపల్ అధికారులు ,వెలుగు అధికారులు ,టిడిపి ,జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 10న అనంతపురం లో జరిగే సూపర్ సిక్స్

**-సూపర్ హిట్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం**



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని గుంతకల్లప్ప కల్యాణమండ పం నందు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరురు గుమ్మనూరు నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బూచి రాంప్రసాద్ సమక్షంలో అనంతపురం లో జరిగే సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోస్తవ సభ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని హామీలను నేరవేర్చడం జరిగింది.ఈసందర్భంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మన అనంతపురం జిల్లా లో ఈనెల 10న ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. కావున మన గుంతకల్లు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజలు వచ్చి సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమంని విజయ వంతం చేయాలని కోరారు. అదే విదంగా కర్నూల్ జిల్లా నుండి వచ్చిన నన్ను అనంత పురం జిల్లా గుంతకల్లు ప్రజలు కేవలం 31రోజుల్లోనే గెలిపించి న చరిత్ర మన గుంతకల్లు నియోజకవర్గం ప్రజలది అని కాబట్టి నేను మీకు ఎప్పుడు బాహుబలి లా ఉండి ఇచ్చిన మాటకు కట్టుబడతానని తెలిపారు,కాబట్టి ప్రజలందరు నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం కి భారీ గా తరలి వచ్చి విజయవంతం చేయాల ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,మున్సిప ల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ కెసిహరి, యాదవ సంఘం ఫెడరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్,మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి,జడ్పిటిసి నెంబర్ కదిరప్ప,సింగిల్ విండో చైర్మన్ తల్లారి మస్తానప్ప,పాల మల్లికార్జున,కత్రిమల ప్రభాకర్ చౌదరి,ఎంకే చౌదరి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, జనసేన నియోజకవర్గ బాధ్యుడు వాసగిరి మణికంఠ, బిజెపి తరఫున హరిహరనాథ్ తదితరులు మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మతతత్వ ముసుగులో దళితుల మీద దాడులు చేస్తే చూస్తూఊరుకోం

-బీఎస్పీ ఎంపీటీసీ బ(్రె.ఉదయ్ కిరణ్

ప్రజల మధ్య సామరస్య స్నేహపూర్వక వాతావరణం తీసుకొని రావడంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ముందుకు రావాలి.

తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మతతత్వ రాజకీయ పార్టీలు.

**కంచికచర్ల, సెప్టెంబర్ 08 -ప్రజా జ్యోతి** స్నేహపూర్వక వాతావరణం,సోదర భావం ప్రదర్శిస్తూ అన్ని కులాలు,మతాలు ఒకటే అంటూ జీవించే నందిగామ నియోజకవర్గ గడ్డమీద మహాకూటమి అధికారంలోనికి వచ్చిన తర్వాత అటువంటి వాతావరణం కలుషితమై దళితులను మాత్రమే కేంద్రంగా చేసుకుంటూ కవ్వింపు చర్యలకు దాడులకు పాల్పడుతున్నారని బీఎస్పీ ఎంపీటీసీ బ(్రె ఉదయ్ కిరణ్ ఆరోపించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల మీద పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఆర్థిక,సామాజిక, విద్యా ,పారిశ్రామిక విప్లవాల ద్వారా ముందుకు వెళ్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం ప్రస్తుతం మతతత్వపు ముసుగులో అంధకారంలోకి వెళ్తుందని ఉదయ్ కిరణ్ స్పష్టం చేశారు. బీజేపీ తెలుగుదేశం మరియు జనసేనలు సంయుక్తంగా కలిసి మహాకూటమి ద్వారా అధికారంలోనికి వచ్చిన తరువాత అభివృద్ధి ప్రక్కన పెట్టి అధికారం అడ్డం పెట్టుకొని దళితులను కేంద్రంగా చేసుకొని కవ్వింపు చర్యలకు మరియు దాడులకు పాల్పడుతున్నారని అటువంటి సంస్కృతి విధానం మంచిది కాదని ఉదయ్ కిరణ్ తెలియజేశారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ యొక్క ఎదుగుదల, రాజకీయ పబ్బం కోసం ఇటువంటి చర్యలకు ఆజ్యం పోస్తున్నారని ఆయన అన్నారు.తక్షణమే ఇటువంటి చర్యలు మానుకొని ప్రజల మధ్య స్నేహ పూర్వక వాతావరణం పెంపొందించేందుకు దోహదం చేయాలని ఆయన కోరారు.కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో జరిగిన సంఘటనను అందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పేర్కొన్నారు. జరిగిన సంఘటనలో ఇరు వర్గాల పాత్రను పోలీసు వారు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు.దళితుల మీద తప్పుడు కేసులు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం.రాజకీయ పార్టీల నాయకులఒత్తిళ్ళ ద్వారా నియోజకవర్గంలోని దళితుల మీద తప్పుడు కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని వాటిని ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ యుతంగా, హక్కుల కోసం ఉద్యమిస్తామని దానికి బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన అన్నారు.పోలీసు వారు ప్రజల మధ్య స్నేహపూర్వ వాతావరణం తీసుకొని రావడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.దళిత మేధావులు, సంఘాలు,ఉద్యోగస్తులు ముందుకు రావాలి జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని దళిత సంఘాలు ,దళిత మేధావులు ఉద్యోగస్తులు ముందుకు రావాలని జాతికి అండగా నిలవాలని కోరారు. యువత




సమన్వయంతో ఉంటూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ముందుకు వెళ్లాలని అయన కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే టి.వి.ఆర్ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జనసేన సీనియర్ నాయకులు టి. వి. రామారావు జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో అభిమానులను నడుమ అట్టహాసంగా జరిగా యి. మాజీ డిసిసిబి చైర్మన్ ఏజెన్సీ టైగర్ కరాటం. రాంబా బు ముఖ్య అతిథిగా హాజరై టీవీఆర్ కు జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు నియోజక వర్గంనుండిరాజకీయనాయకులు ఆయన అభిమానులు, బంధు మిత్రులు నడుమ కేక్ కట్ చేసి అభిమాన నాయకు డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు పుప్పాల సత్యనా రాయణ, తాళ్లపూడి పట్టణ జనసేన అధ్యక్షులు ఐతం మణికంఠ, కల్లూరి సుబ్రహ్మ ణ్యం, పైడిమెట్ట జనసేన నాయ కులు విత్తం నాని, దూసనపూ డి రామాంజనేయులు తాళ్ల పూడి మండలం నుండి వెళ్లిన వారిలో ఉన్నారు

## అనంతగిరి అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం.

అనంతగిరి ఎం.పీ.పీ శెట్టి నీలవేణి.



**అనంతగిరి మండలం సెప్టెంబర్ 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి బొడ్డ చెట్టుకాలనీలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టిన అంగనవాడి భవన కేంద్రాన్ని సోమవారము నాడు అరకు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగ మత్సలింగం. అనంతగిరి మండలఎం.పీ.పీ.శెట్టినేలవేణిలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి సమస్యలను అంగన్వాడి సూపర్వైజర్లు. సిబ్బందినిఅడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో మండల జడ్పిటి. సిసభ్యుడుదిసరి గంగరాజు. వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ. మాజీ అధ్యక్షుడుశెట్టిఆనంద్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవెరీ సుబ్బారావు. మాజీ జెడ్పిటిసి సభ్యుడు దూరుగంగన్నదొర.వైయస్సార్ పార్టీ కార్యకర్తలు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా నిలువలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లతో యూరియా నిలువలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అవసరమైన యూరియా నిలువలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా నిలువలపై తప్పుడు సమాచారాన్ని ఇస్తూ రైతులను రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్... యూరియా నిలువలపై రైతులకు సమాచారాన్ని ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మరియు ఈరోజు నాటికి జిల్లాలో ప్రైవేటు డీలర్లు మరియు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్న యూరియా నిలువలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మరియు మార్కెటింగ్ శాఖ అధికారులకు వివిధ సూచనలు చేశారు.

## ఘనంగా ఏపి కౌలు రైతుల సంగం 4వ మహాసభ.

పంటపండిచి ప్రజలకు ఆహార ధాన్యాలు అందిస్తున్న కౌలురైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు.




**పోడూరు, సెప్టెంబర్ 8,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).కూటమి** ప్రభుత్వం అధికారంలోకి వస్తే కౌలురైతుల చట్టాన్ని మారుస్తామని హామి ఇచ్చి కౌలురైతులను మోసంచేసిందని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాగంటి హరిబాబు ప్రభుత్వాన్ని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం గ్రామంలో మేడపాటి పరశురామరెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం ఏపీ కౌలురైతుల సఘం జిల్లా నాలుగోవ మహాసభ ఘనంగా నిర్వహించారు. మహాసభ ప్రారంభ చూచికగా సంఘం జెండా ను సీనియర్ నాయకులు పిల్లి కామేశ్వరరావు ఎగురవేశారు. ఈమహాసభకు అధ్యక్ష వర్గంగా కేతా గోపాలన్,కూసంపూడి సుబ్బరాజు, ఇంజేటి శేఖర్ బాబు ,ఎం.వినయలక్ష్మి వ్యవహరించగా. ఆంధ్రప్రదేశ్ రామాంజనేయులు గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాల నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పంటలు పండిచి ప్రజలకు ఆహార ధాన్యాలు అందిస్తున్న కౌలురైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కౌలురైతుల చట్టాన్ని మారుస్తామని హామి ఇచ్చి కౌలురైతులను మోసంచేసిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన కౌలు చట్టాన్నే అమలుచేస్తూ అదే నిబంధనలు కొనసాగించడంతో కౌలురైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో కౌలుచట్టం మార్చలని, కౌలురైతులందరికి పెట్టుబడిసాయం, పంటరుణాలు కొరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు.మహాసభకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరాం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెక్కంశెట్టి సత్యనారాయణ హాజరై సౌహార్ధ సందేశం ఇచ్చారు.ఈ మహా సభలో సఘం నాయకులు, కౌలురైతులు ఉందుర్తి శ్రీనివాసు, కవురు శ్రీనివాస్, పెచ్చెట్టి నర్శింహమూర్తి, ఇంజేటి శేఖర్ బాబు, పిల్లి కామేశ్వరరావు,కర్రి నాగిరెడ్డి, కేతా పూర్ణారావు,బూరాడి శ్రీను,పంపన నాగరాజు,కేతా సూరిబాబు, చెల్లబోయిన పాండు రంగారావు,పిల్లి ప్రసాద్, కాకర్ల వెంకటేశ్వరరావు, బాలం విజయకుమార్,బండి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## యన్.కే.నాగేశ్వరరావును వరించిన గుఱ్ఱం జాషువా శత జయంతి పురస్కారం



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్), పోడూరు, సెప్టెంబర్ -08 :** ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్.కే. నాగేశ్వరరావును మహాకవి గుఱ్ఱం జాషువా శత జయంతి పురస్కారం వరించింది. భీమవరం గ్రంథాలయం వేదికపై జరిగిన రాష్ట్ర భాషా, సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉషోదయ ఫౌండేషన్ నిర్వహించిన గుఱ్ఱం జాషువా శత జయంతి వేడుకల్లో ఈ ఈ పురస్కారం ఆయనకు అందజేశారు. గడచిన ఐదు వసంతాలుగా తెలుగు సాహిత్యానికి నాగేశ్వరరావు మాస్టారు చేసిన విశిష్ట కృషికి గాను ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనను వరించింది. సంస్థ ప్రతినిధులు యు.వి.రత్నం, డాక్టర్ ధనాని ఉషారాణి వెల్లడించారు. నాగేశ్వరరావు మాస్టారు సాహితీ జీవితంలో ప్రసిద్ధ సాహితీ వేత్తలు గురజాడ, శ్రీ శ్రీ, పానుగంటి, చిలకమర్తి,అల్లూరి సీతారామరాజు సహచరులు పడాల రామారావు తదితర అవార్డ్స్ అందుకున్నారు.గుఱ్ఱం జాషువా అవార్డు పొందిన వీరిని పలువురు సాహితీ వేత్తలు, విద్యా రంగ ప్రముఖులు అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం.

సమస్యలపై వినతి పత్రంఅందజేసిన విద్యార్థినిలు.విద్యార్థులు.



అనంతగిరిమండలం సెప్టెంబర్ 8.ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీఎమ్మెల్యే రేగమత్స్యలింగం సోమవారం నాడు అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థి విద్యార్థినులను ఎమ్మెల్యే నేరుగాకలిసి విద్యాబోధన.కళాశాల సమస్యలను అడిగి తెలుసుకోగా కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసి కళాశాల ప్రారంభంనుంచి మొదలుకొని నేటి వరకు విద్యార్థిని.విద్యార్థుకుఎటువంటివసతి సదుపాయం లేదని కళాశాలకు ప్రహరీగోడ. బాత్రూం సదుపాయం. మంచినీటి సదుపాయం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వినతిపత్రంలో పేర్కొంటూ ఎమ్మెల్యేకు సమస్యలను వివరించారు. ముఖ్యంగా వసతి కొనసాగించలేకపోతున్నామని బయట ఉంటూ ఇంటి అద్దెలుచెల్లించలేనిపరిస్థితిలో తమ తల్లిదండ్రులు ఉన్నారని విద్యార్థులు. విద్యార్థినిలు వాపోతూతెలిపారు. అధికారులకు. ఎంతోమంది నాయకులకు కలిసిసమస్యలను వివరించిన పరిష్కార మార్గం చూపలేదని మీరైనా స్పందించి పేద గిరిజన విద్యార్థినుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల మెయింటెనెన్స్ రిజిస్టర్ చూపించాలని ఎమ్మెల్యే కోరగా సంబంధిత గుమస్తా చూపించకుండా రిజిస్టర్ ఆఫీస్ లో లేదని ఇంటి వద్ద ఉందని సమాధానం ఇవ్వడంతో ఒక్కసారిగా ఎమ్మెల్యే ఉపాధ్యాయ సిబ్బంది. గుమస్తా పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇటువంటితప్పులు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని విద్యార్థిని.విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎం.పీ.పీ నీలవేణి. మండల పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ.జై భారత్ పార్టీ పార్లమెంట్అధ్యక్షుడు చంటి. తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం జరగాలి 65 ఏళ్ల వృద్ధ మహిళ దాసరి ప్రమీల



**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 08** కర్నూల్ కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట నిరహార దీక్షకు బాధితురాలు మాల దాసరి ప్రమీల చేపట్టారు ఈసందర్భంగా విలేకరులతో దాసరి ప్రమీల మాట్లాడుతూ క్రిష్ణగిరి ఎస్సై జి కృష్ణమూర్తి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీని పులిచెర్ల గ్రామ నివాసి మల దాసరి ప్రమీల కోరారు క్రిష్ణగిరి మండలం కటారు కొండ సమీపంలో ఉన్న పులి చెర్ల గ్రామంలో వృద్ధ మహిళ మాల దాసరి ప్రమీల కు తనకు ఉన్న 11 ఎకరాల పొలాన్ని తమ బంధువులు దురుద్దేశంతో ఆక్రమించుకోవాలని పులి చెర్లకు చెందిన దాసరి మధు బెదిరింపులకు పాల్పడుతున్నాడని తమపై పలుమార్లు దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశాడని తెలిపారు దాసరి ప్రమీల బంధువు మధు మాట్లాడుతూ తమ బంధువులపై జరిగిన దాడిని మంత్రాలయం మండలం, చిలకలడోన గ్రామానికి చెందిన మహేష్. రాజు. ప్రసాద్ వాళ్లపై ఫిర్యాదు చేశారు దాడి చేసిన వారిపై క్రిష్ణగిరి ఎస్ఐ జి కృష్ణమూర్తి ఏటువంటి చర్యలు చేపట్టకపోవడంతో బాధాకరమని అన్నారు భూ కబ్జాదారులతో లక్షల రూపాయలు ఒప్పందం కుదుర్చుకొని 65 సంవత్సరాల వృద్ధ మహిళను చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు జిల్లా ఎస్పీ కృష్ణగిరి ఎస్సై పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు దాసరి ప్రమీలను ఎస్సై భయపడిస్తున్నాడు ఎస్సై కృష్ణమూర్తి పై చర్య తీసుకోవాలి జిల్లా ఎస్పిని కోరారు

## రాయలసీమ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సదస్సు




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 8** పూలే అంబేద్కర్ ఆశ సాధన కోసం రాజకీయ సృహ సామాజిక బాధ్యత కలిగిన విద్యావంతులైన మేధావులతో సమన్వయ జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సదస్సు సమావేశం 13-9-2025 శనివారం కర్నూలు జిల్లా పరిషత్ మండల సమావేశ మందిరంలో విద్యావంతులు మేధావులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోన నాగరాజు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రఘు మల్లెపల్లి కోరారు ప్రభాస్ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలకు వ్యతిరేకంగా గత 79 సంవత్సరాల నుండి రాష్ట్రంలో రెండు కులాలకే అధికారాన్ని కట్టబెట్టి దౌర్జన్యాళ్ళకి దోపిడికి హత్యలకు గురవుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు గురవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు బహుజన కులాల రాజకీయ అధికారమే అంతిమ లక్ష్యంగా పూలే అంబేద్కర్ కాన్షిరం స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పోరాటం సాధించాలని ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రఘు మల్లెపల్లె, జి నాగరాజు ఎం పేరయ్య డాక్టర్ వై ప్రవీణ్ ఎల్ భూషణం డి రామశేషయ్య టీ మద్దిలేటి ఈ కార్యక్రమం ఘనంగా జరగాలని కోరారు

## యూరియా కొరతని తీర్చండి మహాప్రభో

ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చెరుకుమల్లి రామారావు



**నందిగామ,సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూరియా కొరత మూలంగా రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతులు అల్లాడిపోతున్నారని ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చెరుకుమ ల్లి రామారావు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతులు యూరియా కొరత మూలంగా రైతులు అల్లాడిపోతున్నారని బహిరంగ మార్కెట్లో దారి దోపిడి జరుగుతుందని అత్యధిక రేట్లు విక్రయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు పోతున్నారని అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతూ పట్టినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులందరూ నందిగామ ఆర్డీవో గారిని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మరియు మాజీ ఏపీపీ శ్రీరామమూర్తి మరియు మాజీ నందిగామ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కురగంటి కృష్ణంరాజు, వైఎస్ఆర్సిపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పాపట్ల స్వామి, జిల్లేపల్లి రాము జిల్లేపల్లి తుఫాను తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి - సూపర్ హిట్" విజయోత్సవ సభలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు





**రాయచోటి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి(రిపోర్టర్ రాణాప్రతాప్)** రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర్లోని హెూమ్ మీటింగ్ హాల్ నందు ఈరోజు ఉదయం 10.30 గంటలకు జరిగిన "స్త్రీ శక్తి సూపర్ హిట్" విజయోత్సవ సభ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ టీడీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేక పోయినా సూపర్ సిక్స్ అమలు పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు చాలా కృషితో ప్రజలందరికీ మేలు జరుగుతున్నది అని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి రాష్ట్రం లోని మహిళలు అందరికీ "స్త్రీ శక్తి" పథకం ద్వారా నాలుగు రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళా మూర్తులు అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వం కి మాత్రమే దక్కింది అని పేర్కొన్నారు."స్త్రీ శక్తి" అమలు కోసం ముఖ్యమంత్రి గారితో కలిసి మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" గారు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈ "స్త్రీ శక్తి" పథకం మహిళలకు అందుబాటులోకి తీసుకొని ఈరోజు రాష్ట్రం లోని మహిళలు అందరూ ఉచితంగా బస్సు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు అని సభా ముఖంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ గట్టిగా కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ప్రజలకు ఏ కష్టం వచ్చినా మండిపల్లి కుటుంబం వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందని, పేద ప్రజలకు సేవ చేయడానికి మండిపల్లి కుటుంబం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, మండిపల్లి కుటుంబాన్ని ఆదరిస్తున్న మీ అందరికీ ఋణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బాపట్ల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై సమీక్ష

దేశస్థాయిలో గుర్తింపు రావాలి :

కలెక్టర్,ఎమ్మెల్యే, బౌడా చైర్మన్



**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, బీచ్ ఫెస్టివల్ ద్వారా సూర్యలంక బీచ్‌కు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు రావాలని, సూర్యలంక మరో గోవాగా అభివృద్ధి చెందాలని తెలిపారు .ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, బీచ్ ఫెస్టివల్ ద్వారా బాపట్ల వ్యాపారాలకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఫెస్టివల్ విజయవంతం కావడానికి వ్యాపార సంస్థల తరపున 45 లక్షల రూపాయల సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. బుడా ఛైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోవడానికి ఈ ఫెస్టివల్ కీలకంగా మారుతుందని చెప్పారు. ఈ సమావేశానికి ఐటీసీ, ఎడ్యుకేషన్, ఎక్సైజ్, నేషనల్ హైవే విభాగాలు, హెూటల్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని ఆర్డిఓ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా



గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి): గుంతకల్లు మండలం లోని కసాపురం గ్రామంలో 191- లో దళితులకు సంబంధించినటువంటి భూమికి ఇంటి పట్టాలు ఇవ్వడంలో ఉన్నటువంటి కొంత స్థలాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు గుంతకల్లు ఆర్టీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డీవో సమయానికి లేకపోవడం వల్ల ఏవో కి వినతి పత్రం ద్వారా సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ, ఎమ్మెస్ పి. సీనియర్ నాయకులు సి.నరసింహులు మాదిగ,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు, మండల సీనియర్ నాయకులు ఎం.జక్కన్న, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు బాల ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల అధ్యక్షుడు రాజు మాదిగ,మండల ఉపాధ్యక్షు డు శ్రీనివాసులు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి జయరాం మాదిగ,ప్రచార కార్యదర్శి మంజునాథ్ మాదిగ,కసాపురం గ్రామ అధ్యక్షులు మోహన్ మాదిగ, ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ మాదిగ,కళ్యాణ దుర్గం నియోజకవర్గ నాయకు లు రాయుడు మాదిగ, కంబదూరు మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ, కుందుర్పి మండల ఇన్చార్జి సురేష్ మాదిగ,బ్రహ్మసముద్రం మండల అధ్యక్షుడు జనార్ధన మాదిగ,కార్యదర్శి శ్యామ్ మాదిగ,రాయదుర్గం తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గలగల శ్రీను మాదిగ, ఎం ఎస్ పి.నియోజకవర్గ నాయకులు రాము మాదిగ,గుమ్మగట్ట మండల గౌరవ అధ్యక్షులు రాజు మాదిగ,రాయదుర్గం యువసేన నాయకులు సవారప్ప మాదిగ,కసాపురం గ్రామ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి కాలేజీ సమస్యలనుఎమ్మెల్యే దృష్టికితీసుకెళ్లినజై భారత్ పార్టీ పార్లమెంటు అధ్యక్షుడచంటి.



అనంతగిరి మండలం. సెప్టెంబర్ 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో గల ప్రభుత్వజూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం. రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థి.విద్యార్థులు పడుతున్న అవస్థలు.సమస్యలుగూర్చి సోమవారం నాడు మండల పర్యటనకు వచ్చిన అరకు నియోజకవర్గ వైఎస్.ఆర్ సీ.పీ పార్టీ ఎమ్మెల్యే మత్స్య లింగమును అనంతగిరిలో జై భారత్ పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు చంటికలిసి సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. కళాశాలలో సుమారు 300.మంది విద్యార్థిని.విద్యార్థులుఉన్నారని వీరికి పూర్తిస్థాయి సౌకర్యాలు లేకపోవడం వల్ల చదువు లుకొనసాగించలేకపోతున్నారని ముఖ్యంగావసతి సౌకర్యం గిరిజన బిడ్డలకుకల్పిస్తే మంచిదని ఆయన కోరారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## యూరియాను రైతులకు కొరత లేకుండా అందించండి



యూరియా మాఫియాను అరికట్టండి.. సిపిఐ

**గోపవరం సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు యూరియా ను సకాలంలో రైతులకు అందించాలని అలాగే యూరియా మాఫియాను అరికట్టాలని.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను విరశేఖర్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో బద్వేలు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఎరువుల కొరత పర్యావసానం యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు పోయిన.సంవత్సరం ..ఇదేసీజన్లోఎటువంటియూరియాకొరతసమస్యరాలేదు. ఈ సంవత్సరం మాత్రమే యూరియా సమస్య తీవ్రంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యూరియా నిలవలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ రైతులకు అందంటం లేదు. కేంద్ర నుంచి వచ్చిన యూరియాను 80 శాతం ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారు. 20శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారు. ఈ యూరియాను కూడా స్థానికకూటమినాయకులుఅవసరానికిమించితీసుకుపోతున్నార నే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రవేట్ ఫెర్టిలైజర్ షాపు వారు ఒక బస్తా యూరియా (45 కేజీలు) రూ? 266కు అమ్మాలసి ఉండగా బ్లాక్ మార్కెట్లో రూ 300నుంచి. 400వరకుఅమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నారు. పైగా యూరియా కావాలంటే అవసరంలేని ఎరువులను కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. వరి పంటకు కనీసం ఖరీఫ్ సీజన్లో ఎకరానికి రెండు బస్తాలు యూరియా అవసరం ఉంటుంది. కానీ ఒక బస్తా కూడా అందలేదు. పైగా ఈ సంవత్సరం సాగు విస్తరణ తగ్గింది. రాయలసీమ ప్రాంతాల్లో వేరుశనగ సుమారు 13 లక్షల ఎకరాల సాగు కావలసి ఉండగా కేవలం 4.24 లక్షల ఎకరాల్లో మాత్రం సాగైంది. కేసీ కెనాల్, మైలవరం ఆయకట్టు, పెన్నా, చిత్రావతి, పాపాగ్ని, కుందు, సగిలేరు పరివాహక ప్రాంతాలు వరి సాగు చేసే ప్రాంతాలు. రైతులు యూరియా కోసం రైతు సేవ కేంద్రాల వద్దకు పోతే ఒక ఆధార్ కార్డుకు ఒక యూరియా బస్తా మాత్రమే అని అంటే. రైతులు వాపోతున్నారు, పోనీ డీలర్ల వద్ద యూరియా కొందామంటే యూరియాతోపాటు ఇతర ఎరువులు కొనాలన్న షరతు, అధిక ధర తో రైతు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. కావున యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు ధర్నా అనంతరం తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు కు వినత పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ బద్వేలు రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరి నాగరాజు సిపిఐ బద్వేల్ మండల నాయకులు సుబ్బారెడ్డి సుధాకర్ బ్రహ్మయ్య ప్రసాద్ వీరయ్య హరి అభిరామ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):ఎమ్మెల్యే** గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బూచి రాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శ్రీ శ్రీ గుంతకల్లప్ప కల్యాణమండ పం నందు గుంతకల్లు నియోజకవర్గం కి సంబందిం చిన 33మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఆపదలో ఉండి వైద్యం కొరకు హాస్పిటల్ లో ఖర్చులు పెట్టుకుని అన్నా ఇది పరిస్థితి అని నాకు అర్జీ పెట్టుకోగా వారికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం తో సీఎం సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,మున్సిప ల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ కెసిహరి, యాదవ సంఘం ఫెడరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్,మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి,జడ్పిటిసి నెంబర్ కదిరప్ప,సింగిల్ విండో చైర్మన్ తల్లారి మస్తానప్ప,పాల మల్లికార్జున,కత్రిమల ప్రభాకర్ చౌదరి,ఎంకే చౌదరి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, జనసేన నియోజకవర్గ బాధ్యుడు వాసగిరి మణికంత, బిజెపి తరపున హరిహరనాథ్ తదితరులు మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ముగ్గురు వ్యక్తులు గల్లంతు



**కంచికచర్ల, సెప్టెంబర్ 08 - ప్రజాజ్యోతి** కంచికచర్ల మండల పరిధిలోని మోగులూరు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామంలో పామాయిల్ తోట సమీపంలో కృష్ణా నదిలో ఈతకు వెళ్లిన ముగ్గురు ఒక్కసారిగా గల్లంతయ్యారు. అందరూ చూస్తుండగానే నీటిలో కొట్టుకుపోయారు. అందులో ఒకరు సురక్షితంగా బయటపడగా ఇద్దరు గల్లంతయ్యారు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయిగల్లంతైన వారు షేక్ ఖుద్దూస్, షేక్ ఫారూఖ్ గా గుర్తించారు. వీరిలో ఖుద్దూస్ మృతదేహం లభ్యమైంది. మరొకరు ఫారూఖ్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఖుద్దూస్ మృతదేహాన్ని నందిగామ పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేశారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్య విజ్ఞప్తి




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కూడేరు మండలంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు మా నమస్కారం మంగళవారం ఉదయం 9 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు అందరూ కలసి మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఆర్డిఓ ఆఫీస్ కు చేరుకోవాల్సిందిగా కోరుచున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప శ్రీనివాస్ నాయుడు తెలిపాము. అని పత్రికా విలేకరులకు తెలియజేయడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్



గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి): సోమవారం అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని నివేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ ఈ సమస్యల ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## ప్రజలకు న్యాయం చేయాల్సిన ఓ ఎస్సై వృత్తిలో ఉంటూ, పోకిరిలా తయారై ఓ మహిళను మోసం చేసి, పోలీసు వ్యవస్థలో చీడపురుగు




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబరు 08** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం చెందిన ఎం సురేష్ బాబు 2012లో ఎస్సైగా ఎన్నికయ్యారు ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో పరిచయమైన ఓ మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి కొడుకు పుట్టిన తరువాత, కొడుకుతోనే ఉడాయించాడు. ప్రస్తుతం ఆ మహిళ తన కొడుకుని ఇవ్వమని బ్రతిమాలుతున్న ఇవ్వకుండా వేధిస్తున్నాడు. నాలుగు సంవత్సరాలుగా తన కొడుకుని ఇప్పించాలని ఉన్నతాధికారులకు వేడుకున్న ఫలితం కనిపించకపోవడంతో, నేడు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసింది. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ నన్ను కాలదన్ని నా కొడుకుని ఎస్సై సురేష్ బాబు దౌర్జన్యంగా తీసుకెళ్లాడని ఆ మహిళ వాపోయింది. అంతేకాక మరో మహిళతో సహజీవనం చేస్తూ తన కొడుకుని వీధులపాలు చేశాడని ఆమె ఆక్రోసించింది. మహిళలు, చిన్న పిల్లల పట్ల శాడిస్టుల వ్యవహరిస్తున్న ఎస్సై సురేష్ బాబు తక్షణమే విధులనుంచి సస్పెండ్ చేసి, తన కుమారున్నీ ఇప్పించి, తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధ్యత మహిళా విలపించింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com